



# విజయభాను





విశాఖపట్నం, శుక్రవారం 13-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 30 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## జీఎస్టీ పరిధిలోకీ
# రియల్ఎస్టేట్!

- భారీస్థాయిలో పన్ను ఎగవేత
- రాష్ట్ర ప్రభుత్వాలపై చర్చించాకే నిర్ణయం
- కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



వాషింగ్టన్: రియల్ ఎస్టేట్‌ను కూడా జీఎస్టీ కిందకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన.. హార్వర్డ్ యూనివర్సిటీలో మాట్లాడారు. భారత్ చేపట్టిన పన్ను సంస్కరణలపై ఆయన తన అభిప్రాయాలను వినిపించారు. రియల్ ఎస్టేట్ రంగంలో భారీ స్థాయిలో పన్ను ఎగవేత జరుగుతున్నదని.. త్వరలోనే తరువాయి 2లో



# బాణసంచా..
### ఆన్‌లైన్ అమ్మకాలపైనా నిషేధం

న్యూఢిల్లీ: వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ, ఎన్‌సీఆర్ రీజియన్‌లో బాణసంచా అమ్మకాలపై సుప్రీంకోర్టు విధించిన నిషేధం ఆన్‌లైన్ అమ్మకాలు, కొనుగోళ్లకు సైతం వర్తిస్తుందని ఢిల్లీ పోలీసులు గురువారం తెలిపారు. ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు, అమ్మకాలు చేసే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసు ప్రతినిధి మాధుర్ వర్మ మీడియాకు తెలిపారు. కొత్త ఉత్తర్వు అమల్లోకి రావడంతో అంతకుముందు తరువాయి 2లో

## వైద్య ఆరోగ్యశాఖలో
# అలసత్వాన్ని సహించను

### పదిరోజుల్లో 21 లక్షల దోమతెరల పంపిణీ
### సీజనల్ వ్యాధులకు ఏపీలో చోటులేదు
### ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ : రాష్ట్రంలో ఇకపై సీజనల్ వ్యాధులు కనిపించడానికి వీల్లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని ఆయన చెప్పారు. పేషెంట్ ఫస్ట్ అనే విధానాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అలవరచుకోవాలని అన్నారు. గురువారం రాత్రి విజయవాడ క్యాంప్ కార్యాలయంలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.

అన్ని రకాల వైద్య పరీక్షలకు అవసరమైన ల్యాబొరేటరీలను సిద్ధంగా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అందుబాటులో వున్న వైద్యులను, సహాయ సిబ్బందిని సమర్ధంగా వినియోగించుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా తరువాయి 2లో

## ముందుగా యుద్ధానికి
# నిప్పు పెట్టింది ట్రంపే



మాస్కో: అగ్రరాజ్యం అమెరికా, ఉత్తరకొరియా మధ్య పరిస్థితులు చూస్తుంటే పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉన్నాయి. వరుస క్షిపణి ప్రయోగాలతో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న ఉత్తరకొరియాపై అమెరికా వరుస హెచ్చరికలు చేస్తూనే ఉంది. అయినా ఆ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఉత్తరకొరియా సై అంటే సై అంటూ మాటల దాడికి దిగుతోంది. ఈ పరిస్థితులు చూస్తుంటే మరో యుద్ధం వస్తుందేమో అని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ యుద్ధానికి నిప్పు పెట్టింది మాత్రం ట్రంపేనని ఆ దేశం ఆరోపిస్తోంది.

ఉత్తరకొరియా విదేశాంగ మంత్రి రి యాంగ్ హో రష్యా అధికారిక మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మా అణుప్రయోగాలు దేశ ప్రజల శాంతి భద్రతల కోసమే. అయితే ఐక్యరాజ్యసమితి వేదికగా ట్రంప్ పిచ్చిపట్టినట్లుగా ఉత్తరకొరియాపై వ్యాఖ్యలు చేశారు. మాపై యుద్ధానికి ఆయనే నిప్పు పెట్టారు. మేం కూడా ఆ యుద్ధానికి మంటలతోనే సమాధానం చెబుతాం. మాటలతో కాదు. అమెరికా శక్తిసామర్థ్యాలతో సరితూగేందుకు మేం సిద్ధమవుతున్నాం. మా లక్ష్యాలను తరువాయి 2లో

# శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తివేత
## ఏపీ మంత్రి దేవినేని ఉమ



*శ్రీశైలం: మూడేళ్ల తర్వాత శ్రీశైలం ప్రాజెక్టు నిండు కుండలా మారింది. ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో గురువారం ఉదయం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఏపీ మంత్రి దేవినేని ఉమ ప్రాజెక్టు వద్ద* తరువాయి 2లో

# తల్లిదండ్రులు నిర్దోషులు
### ఆరుషి హత్య కేసులో సంచలన తీర్పు


( ఫైల్ ఫోటో )

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆరుషి హత్యకేసులో అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆరుషి తల్లిదండ్రులను నిర్దోషులుగా తేల్చింది. ఆరుషిని ఆమె తల్లిదండ్రులే చంపారనడానికి ఆధారాలు లేవని న్యాయస్థానం పేర్కొంది. ఘజియాబాద్‌లోని దస్నా జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఆరుషి తల్లిదండ్రులు.. నుపూర్, రాజేష్ తల్వార్‌కు కేసు నుంచి ఊరట లభించింది.

2008 మే 16న నోయిడాలోని జలవాయి విహార్‌లో.. వారం రోజుల్లో పుట్టిన రోజు జరుపుకోవాల్సి ఉన్న 14 ఏళ్ల ఆరుషి అత్యంత పాశవికంగా హత్యకు గురైంది. పనిమనిషి హేమరాజ్‌తో కలిసి ఆరుషి తల్లిదండ్రులు నుపూర్ తల్వార్, రాజేష్ తల్వార్ ఆమెను హత్య చేసినట్టు ఉత్తరప్రదేశ్ కోర్టు 2013లో తీర్పుచెప్పింది. దీంతో ఈ కేసులో వీరిద్దరికీ జీవిత ఖైదు పడింది. ఆ తర్వాత వారు ఈ తీర్పుపై అలహాబాద్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నారు.

ఆరుషి తల్లిదండ్రులు చేసుకున్న అప్పీల్‌పై జస్టిస్ బీకే నారాయణ, జస్టిస్ ఏకే మిశ్రాతో కూడిన హైకోర్టు బెంచ్ గత సెప్టెంబర్‌లో విచారణ చేపట్టింది. ఆ తర్వాత తీర్పును రిజర్వ్ చేసిన కోర్టు గురువారం (అక్టోబర్ 12) తుది తీర్పును వెలువరించింది.

ఆరుషి హత్యకేసు అప్పట్లో దేశంలో సంచలనం సృష్టించింది. మొదట పని మనిషి హేమరాజే ఈ హత్యకు పాల్పడినట్టు అనుమానించారు. అయితే ఆరుషి హత్యకు గురైన ఫ్లాట్‌లోని టెర్రాస్‌పై రెండు రోజుల తర్వాత హేమరాజ్ కూడా విగతజీవిగా పడి ఉండటంతో కేసు మరో మలుపు తిరిగింది. తల్వార్ దంపతులను అనుమానించిన పోలీసులు.. ఆ దిశగా దర్యాప్తు జరిపి ఆరుషి, హేమరాజ్ హత్యలకు రాజేష్, నుపూరే కారణమనే నిర్ధారణకు వచ్చారు.

అయితే.. దర్యాప్తును తప్పుదోవ తరువాయి 2లో

## ఈ నెల 15న
## బిజెపి కార్యవర్గ సమావేశము



విశాఖ సిటీః విశాఖ నగర భారతీయ జనతా పార్టీ పదాధికారుల సమావేశము నగర అధ్యక్షుడు ఎం నాగేంద్ర అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మాధవ్ విచ్చేశారు. ఈ సమావేశంలో 10-10-2017 న జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్టీ తీసుకున్న నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గూర్చి మరియు పార్టీ బలోపేతం గురించి నిర్ణయములు తదితర విషయములు అన్నీ చర్చించుట కొరకు 15-10-2017 ఉదయం 10 గంటలకు నగర బీజేపీ కార్యవర్గ సమావేశం గాజువాకలో ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో విశాఖలో పెరిగిన నేరాలు, విశాఖ నగర పరిధి పెరిగిన సందర్భంగా విలీనము అయినటువంటి గ్రామాల అభివృద్ధి, అక్కడ నివసిస్తున్న సామాన్య ప్రజల ఇబ్బందుల గురించి, స్వచ్ఛ్ భారత్, వ్యక్తిగత మరియు సామూహిక మరుగు దొడ్ల నిర్మాణము కోసం ఇతర విషయములు గురించి చర్చించుట కొరకు నగర నాయకులందరు పాల్గొనే ఈ సమావేశమునకు బీజేపీ రాష్ట్ర నాయకులు పాల్గొని పార్టీ కార్య కర్తలకు మార్గదర్శనం తరువాయి 2లో

# నేటినుంచి భారత్-శ్రీలంక సైనిక విన్యాసాలు

పుణె : భారత్, శ్రీలంక సైనిక విన్యాసాలు శుక్రవారం నుంచి పుణెలో ప్రారంభం కానున్నాయి. దేశీయంగా ఉగ్రవాద దాడులను సమర్థంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా ఇరుదేశాల సైనికులు ఈ విన్యాసాలను నిర్వహించనున్నారు. మిత్రశక్తి ఐదో ఎడిషన్ సైనిక విన్యాసాలు 13 రోజులపాటు జరగనున్నాయి. నాల్గో విడత సైనిక విన్యాసాలు గతేడాది శ్రీలంకలో జరిగాయి. రెండు దేశాల మధ్య రక్షణ రంగాల్లో సహకారమే లక్ష్యంగా 2013 నుంచి భారత్, శ్రీలంకలు సంయుక్తంగా సైనిక విన్యాసాలను నిర్వహిస్తున్నాయి.




## టేకిట్ ఈజీ



తన వెంట పాదయాత్రలకు జగన్ మిమ్మల్ని పిలవకూడదనేగా... మీ పూజలు.. మొక్కులూ... !!

# పోలీసులకు చుక్కలు చూపిస్తున్న భూపతి



గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలో సంచలనమైన రౌడీ షీటర్ కొప్పెర్ల సత్యన్నారాయణ రాజు (గేదెలరాజు)హత్యాఘటనలో కీలక పాత్ర వహించిన పత్రికా ఏడిటర్ భూపతిరాజు శ్రీనివాసరాజు పోలీసులకు చిక్కకుండా చుక్కలు చూపిస్తున్నాడు. అయితే భూపతి పత్రికా కార్యాలయంలోనే హత్యకు ప్రదాన ఆదారాలు దొరకడం, హత్యాకేసులో భూపతి కీలకం కావడంతో పోలీసులు మాత్రం ఆయన ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. ఇందుకోసం గాజువాకలోని, నగరంలోని పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి విజయవాడ, గుంటూరులలో గాలిస్తున్నట్లు తెలుస్తుంది. సెల్ ఫోన్ ఆదారంగా భూపతి విజయవాడ, గుంటూరులలో సంచరిస్తున్నట్లు కనుగొన్న పోలీసులు ఆదిశగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అవడంతో భూపతి అండర్ గ్రౌండ్‌కు వెళ్ళినట్లు తెలుస్తుంది. భూపతిని అదుపులోనికి తీసుకుంటే కేసు ఒక కొలిక్కి వస్తుందని బావిస్తున్న పోలీసులకు భూపతి మాత్రం చుక్కలు చూపిస్తున్నాడు. హత్య కేసులో భూపతి మినహా మిగిలిన వారు పోలీసుల అదుపులో ఉండడంతో కేసు ఒక కొలిక్కి వచ్చినట్లేనని పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి.

భూపతి పోలీసులకు చిక్కితే పూర్తి వివరాలు వెలుగు చూసే అవకాశం ముందని పోలీసువర్గాలు భావిస్తున్నాయి. అసలు ఈ హత్యకు గల కారణం సెటల్‌మెంట్లా? లేదా ఏదైన అక్రమ సంబంధమా? లేదా ఇంకేమైనా కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును చేపట్టగా, భూపతి దొరికితే తప్ప అసలు గుట్టు బయట పడదని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. బావా అంటునే అతి కిరాతంగా చంపించిన వైనం వెనుక పెద్ద గుట్టే వుందనేది పోలీసులు భావన. అక్రమాస్తులు కూడగట్టిన గేదెల రాజుకు కొంతమంది బినామీలు ఉన్నట్లు, ఈ హత్యలో వారి పాత్ర ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రతీ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దాలి

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



విశాఖపట్నం : జిల్లాలో ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ గ్రామంగా ప్రతిఒక్కరూ తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ మన గ్రామం - మన విశాఖ కార్యక్రమంలో భాగంగా మాకవరంపాలెం మండలం మల్లవరం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ జరిగిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొని ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రతిఒక్కరూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. మాకవరపాలెం ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లవరం గ్రామంలో 200 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణ అవసం ఉందని త్వరలో పనులను ప్రారంభించనున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతిఒక్క ఉద్యోగికి లక్ష్యాలను నిర్దేశించారు. ఈ గ్రామ సభలో మండల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూపు దుస్తులు పంపిణి



రావులపాలెం : మండల పరిధి గోపాలపురం, దేవరపల్లి జిల్లా పరిషత్ హైస్కూళ్ళలో పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ఏక రూప దుస్తులను పంపిణీ చేసారు గోపాలపురంలో సర్పంచ్ ఆనేలక్ష్మీ ముసలయ్య, దేవరపల్లిలో సర్పంచ్ గన్నవరపు వెంకట్రావుల చేతులమీదుగా విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పాఠశాల అభివృద్ధి జరిగిందని, ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ద్వారా భావి భారత పౌరులుగా తయారవ్వాలని సూచించారు. దేవరపల్లిలో ఎమ్‌పిటిసి నామాల నాగేశ్వరరావు, ఎస్ఎమ్‌సి చైర్మన్ మద్దాల వెంకటేష్, ఎన్. ప్రసాద్, గోపాలపురంలో గుడిమెట్ల బాపిరెడ్డి, యాళ్ళ రామారావు, ఎస్ఎమ్‌సి చైర్మన్ నడిపూడి కవిత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహిళా మోర్చా కమిటీ ఏర్పాటు



రావులపాలెం : స్థానిక బిజెపి కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు గండ్రోతు వీరగోవిందు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల మహిళా మోర్చా కమిటీని ఏర్పాటు చేసి అధ్యక్షురాలిగా తలారి లలిత, ఉపాధ్యక్షురాలిగా మల్లిశెట్టి వెంకట పద్మజ, ప్రధాన కార్యదర్శిగా ద్వారంపూడి సీతారత్నం, సూరకాసుల విజయలక్ష్మిలను ఎన్నుకున్నారు. మండలంలోని పలువురు మహిళలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వీరిని బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమమంతయూ జిల్లా కార్యవర్గ సభ్యులు కంకటాల వెంకటరత్నం (నాని), జిల్లా ఉపాధ్యాక్షులు పాలూరి జయ ప్రకాస్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డిపట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జనిపిరెడ్డి తాతారావులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తి అనంతలక్ష్మి, చిర్ల విజయలక్ష్మి, నున్నే వెంకటలక్ష్మి, ఎమ్‌డి మస్తాని, బొమ్మిడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల నిర్వహణపై మూడవ ప్రపంచ కాంగ్రెస్ పురస్కరించుకుని బాలలతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు

# నగరంలో మార్తాన్‌కు సన్నాహక సమావేశం

విశాఖపట్నం : విపత్తుల నిర్వహణపై నవంబరు 6 నుంచి 10వ తేదీ వరకు గీతం విశ్వవిద్యాలయంలో జరగనున్న మూడవ ప్రపంచ కాంగ్రెస్ పురస్కరించుకుని చేయతలపెట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా పెద్దఎత్తున నగరంలో ర్యాలీలు (మార్తాన్) నిర్వహించేందుకు 14వ తేదీన పెదవాల్తేరు ఆదర్శనగర్ నేచర్ సమావేశ మందిరంలో భాగస్వామ్య బృందాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఈ సన్నాహక సమావేశంకు డిమిక్స్ అధ్యక్షులు ఆనందబాబు, సేవ్‌ది చిల్డ్రన్ ఇండియా ప్రతినిధి కంచర్ల రే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్‌పర్సన్ జి. హైమావతి, నేచర్ క్రియాశీల సంస్థ డైరెక్టర్ ఎస్‌బి బాలరాజు పాల్గొని ప్రణాళిక అమలుచేసేందుకు ప్రతినిధులతో చర్చిస్తారని ఇ నూకరత్నం , వి విజయకుమారీలు వెల్లడించారు.

# నారాయణ విద్యార్థికి ప్రతిభా అవార్డు




రావులపాలెం : స్థానిక రావులపాలెం నారాయణ స్కూలు విద్యార్థి కె. స్వాతికి 2016-17 సం॥ని 10వ తరగతిలో 10/10 మార్కులు సాధించినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డుకు ఎంపికైనట్లు స్కూలు ప్రిన్సిపాల్ యం.డి. హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని స్వాతిని డివిజినల్ డీన్ శ్రీనివాసరెడ్డి, ఏఓ విజయభాస్కరరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# సాయి ఆలయంలో శతాబ్ది ఉత్సవాలు

రావులపాలెం : స్థానిక ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ షిర్డిసాయి మందిరంలో సాయి మహా సమాధి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక అభిషేకం, అర్చనలు జరిగాయి. భక్తులచే విశేషంగా సామూహిక శ్రీరామరక్షాస్తోత్రం, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ నెల 14న ఉదయం 10 గంటలకు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు సాయి తత్వ విశ్లేషకులు శ్రీశైలంకు చెందిన శ్రీ సాయినాధ్, మచిలీపట్నంకు చెందిన శ్రీ విఠల్‌లు పాల్గొని సాయి తత్వంపై ప్రసంగించెదరని ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొని సాయి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# 14న గాయత్రి కళాశాల స్నాతకోత్సవాలు

విశాఖపట్నం: గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ పి.జి. కళాశాల 6 స్నాతకోత్సవం వేడుకలు ఈ నెల 14వ తేదీన రుషికొండ క్యాంపస్‌లోని సెంట్రల్ అడిటోరియంలో జరపనున్నామని గాయత్రి సంస్థల డైరెక్టర్ దక్షిణామూర్తి తెలిపారు. నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 14వ తేదీ సాయంత్రం 3 గంటలనుండి కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. పోటీ ప్రపంచంలో అనేక పోటీతత్వాన్ని ఎదుర్కొని అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దామన్నారు. 2013 - 2016 బ్యాచ్‌లో విద్యనభ్యసించి ఉత్తీర్ణులైన డిగ్రీ, పిజి విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నామని చెప్పారు. ఈ సమావేశంలో కళాశాల జాయంట్ సెక్రటరీ పి. రాజగణపతి, వైస్ ప్రెసిడెంట్ మధుకర్, ఎం.ఎం. రహమాన్, ప్రిన్సిపల్ ఎస్ కె వి. సూర్యనారాయణ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ 15వ వార్డు అల్లూరిసత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబీమాలో మరో అవకాశం వినియోగించుకోవాలని కోరుతూ ఆటో ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ శివప్రసాద్, కోటీశ్వరరెడ్డి, శంకర్ రెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానుల పాల్గొన్నారు.

# కంపుకొడుతున్న గ్రామాలు

**- తూతూ మంత్రంగా పారిశుధ్య పనులు - పొంచియున్న రోగాల ముప్పు**

మెంటాడ: మండలంలోని గ్రామాలు కంపుకొడుతున్నాయి. అధికారులు పారిశుధ్య పక్షోత్సవాలు, ర్యాలీలు వంటి ప్రకటనలు పత్రికలకే పరిమితమవుతున్నాయి. పంచాయితీలు కూలీలతో తూతూ మంత్రంగా పారిశుధ్య పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్యం, బహిరంగా మలవిసర్జన రహిత గ్రామాలు తీర్చి దిద్దాలను అధికారులకు ఆదేశాలు ఇస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు కోట్ల రూపాయలు ఇస్తున్నది, కాని నిధులైతే ఖర్చు అవుతుంది కాని సమస్య మాత్రం సమస్యగానే మిగులుతుంది. దీంతో గ్రామాల్లో అంటువ్యాధులు పొంచి ఉందని, ఎప్పుడు ఏ రోగం ప్రబలుతుందోనని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో దాదాపుగా 30 పంచాయితీల్లోను పారిశుధ్య సమస్య జఠిలంగా ఉంది. ప్రతి 6 నెలలకు పంచాయితీల్లో వీధి కాలువల్లో చెత్తను నామమాత్రంగా తీసి పంచాయితీలకు ప్రభుత్వం ఇస్తున్న నిధులు దుర్వినియోగమవుతుందని ప్రజలు బాహటంగా విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రామంలోను గల తాగు నీటి బోర్లు, రక్షిత పథకాలలో బ్లీజింగ్ చేయడంలేదని, కాలువల్లో చెత్తా చెదారాలు పేరుకుపోవడం, మురికినీరు నిల్వాలు, రోడ్లు చెత్తమయం కావడంతో చాలా ఇబ్బం దులు ఎదుర్కొవలసి వస్తుందని ప్రజలు ఆవేదను వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు నిరింమం చినప్పటికి బహిరంగ మలవిసర్జన జరుగుతుంది.

ఉన్నతాధికారులు సంపూర్ణ మలవిసర్జనకు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఆదేశాలు జారీ చేసినా అమలు జరగడంలేదని బహిరంగ విమర్శలు విన్పిస్తున్నాయి.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

VIZAG ...ahead

MECHANICAL SECTION

'e' Procurement Tender Notice No:27/2017-18/SE(Mech)/EE(Mech)/DB, Dt:12-10-2017

| | | |
|---|---|---|
| 01. | Number of Works | : 5 Nos |
| 02. | Value of Works (ECV) | : Rs.49.18 Lakhs |
| 03. | Down Loading Start Date | : 13-10-2017 @ 11.00 AM |
| 04. | Down Loading End Date | : 27-10-2017 @ 02.00 PM |
| 05. | Last date &Time for receipt of Bids | : 27-10-2017 @ 03.00 PM |
| 06. | Date of opening Tenders | : 27-10-2017 @ 03.30 PM |

Note: Further details at http://www.apeprocurement.gov.in

O/o the EE (Mech) Sd/-xxxx

Contact: 9912349476 For COMMISSIONER, S.E.(Mech)

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి


**మొదటి పేజీ తరువాయి**

# ఈ నెల 15న బిజెపి కార్యవర్గ సమావేశము

చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రావు, ప్రకాష్ రెడ్డి, నరేంద్ర ప్రకాష్ మరియు నగర పదాధికారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పరిధిలోకీ రియల్ ఎస్టేట్!

ఆ రంగాన్ని కూడా జీఎస్టీ కిందకు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జైట్లీ తెలిపారు. జీఎస్టీ మండలి నిర్వహించే తదుపరి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంటామన్నారు. గువాహతిలో నవంబర్ 9వ తేదీన తదుపరి జీఎస్టీ సమావేశాలు జరగనున్నాయి. నగదు మార్పిడి ఎక్కువగా రియల్ ఎస్టేట్ రంగంలో జరుగుతున్నదని, అక్కడే ఎక్కువ శాతం పన్ను కూడా ఎగవేస్తున్నారని, రియల్ ఎస్టేట్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయని, రియల్‌ను జీఎస్టీ కిందకు తీసుకురావాలని తాను కూడా గట్టిగా విశ్వసిస్తున్నట్లు జైట్లీ చెప్పారు. వచ్చే నెలలో జరిగే జీఎస్టీ సమావేశంలో ఈ అంశాన్ని చర్చిస్తామన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వాలు.. రెండు అభిప్రాయాలు వినిపిస్తున్నాయని, అందుకే దానిపై చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం బిల్డింగ్ నిర్మాణాలపై 12 శాతం జీఎస్టీ వసూల్ చేస్తున్నారు. అయితే భూమి, స్థిరాస్తులపై మాత్రం జీఎస్టీ లేదు. నోట్లు రద్దు అనేది ప్రాథమిక సంస్కరణ అని, దేశాన్ని పన్ను ఎగవేత నుంచి ఆదుకునేందుకు తీసుకున్న చర్య అని జైట్లీ తెలిపారు.

## బాణసంచా..

ఇచ్చిన తాత్కాలిక లైసెన్సులు కూడా రద్దయినట్టేనని ఆయన చెప్పారు. నవంబర్ 1వ తేదీ వరకూ ఢిల్లీ, ఎన్సీఆర్ రీజియన్‌లో బాణసంచా అమ్మకాలపై నిషేధాన్ని పునరుద్ధరిస్తున్నట్టు అత్యున్నత న్యాయస్థానం గతం సోమవారంనాడు తీర్పుచెప్పింది. దీపావళి సీజన్‌లో వాతావరణ కాలుష్య స్థాయిని దృష్టిలో పెట్టుకుని కోర్టు ఈ ఉత్తర్వులిచ్చింది.

## ముందుగా యుద్ధానికి నిప్పు పెట్టింది ట్రంపే

చేరుకోవడంలో మేం చివరి దశలో ఉన్నాం. మా నియమం ఒక్కటే.. మా అణ్వాయుధాల గురించి చర్చలు వస్తే వాటిపై మాట్లాడేందుకు మేం ఎప్పటికీ అంగీకరించం అని రి యాంగ్ హో అన్నారు. గత కొద్ది రోజులుగా అమెరికా, ఉత్తరకొరియా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. వరుస క్షిపణి ప్రయోగాలతో పొరుగు దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఉత్తరకొరియా ఆగడాలను అరికట్టేందుకు అమెరికా ప్రయత్నాలు చేపట్టింది. ఇప్పటికే ఆ దేశంపై కఠిన ఆంక్షలు విధించేలా ఐరాసలో అమెరికా పెట్టిన తీర్మానానికి ఆమోదం లభించిన విషయం తెలిసిందే.

## తల్లిదండ్రులు నిర్దోషులు

పట్టించడానికి పోలీసులే ఇలాంటి అభియోగాలు మోపారంటూ తల్వార్ దంపతులు వాదించారు. దీంతో 2008లో నాటి ఉత్తరప్రదేశ్ సీఎం మాయావతి ఈ కేసును సీబీఐకి అప్పగించారు. అనేక మలుపులు తిరిగిన అనంతరం సీబీఐ ప్రత్యేక కోర్టు అందుబాటులో ఉన్న సాక్ష్యాల ఆధారంగా.. ఆరుషి తల్లిదండ్రులను ప్రాసిక్యూట్ చేయాలని ఆదేశించింది.

ఆరుషి హత్య కేసులో 2013లో ఆమె తల్లిదండ్రులకు జీవిత ఖైదు పడింది. యూపీ పోలీసులు 2008 మే 23న రాజేష్‌ను అరెస్టు చేసి దస్నా జైలుకు పంపారు. అనంతరం 2012లో రాజేష్ భార్య నుపూర్.. ఘజియాబాద్ కోర్టులో లొంగిపోవడంతో ఆమెను కూడా దస్నా జైలుకు పంపారు. ప్రస్తుతం ఈ కేసు నుంచి వీరికి ఊరట లభించడంతో.. తక్షణమే జైలు నుంచి విడుదల కానున్నారు.

## శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తివేత

*పూజలు నిర్వహించారు. అనంతరం రెండు గేట్లు ఎత్తి 56 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఒక్కో గేటును 10 అడుగుల మేర ఎత్తారు.*

*ప్రస్తుతం శ్రీశైలం జలాశయ నీటి మట్టం 884.80 అడుగులతో 214.8450 టీఎంసీలుగా ఉంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి 1,39,007 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 32,878 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదిలారు. ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 42,378 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌కు 12,000 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1600 క్యూసెక్కులు, హంద్రీనీవాకు 338 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే బాలరాజు పాల్గొన్నారు.*

# పదిరోజుల్లో 21 లక్షల దోమతెరల పంపిణీ

పెద్దఎత్తున పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ముఖ్య కారణమైన దోమల్ని నియంత్రించాల్సిందేనని అధికారులకు స్పష్టంచేసిన ముఖ్యమంత్రి, 21 లక్షల దోమతెరలను పది రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందించాలని ఆదేశించారు. దీనిపై పరిష్కార వేదిక నుంచి అవసరమైన ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధులు ఎప్పుడొస్తాయనేది ప్రతి ఏడాది తెలిసిన విషయమే. ఆ సీజన్‌కు ముందే తగిన ప్రణాళికలు తయారు చేసుకోవడం ప్రతి సంవత్సరం ఒక ఆనవాయితీగా మారాలి అని ముఖ్యమంత్రి చెప్పారు. సీజనల్ వ్యాధుల గత చరిత్ర దగ్గర పెట్టుకుని అవి ఎప్పుడు వస్తాయో స్పష్టంగా తెలుసుకుని ముందు నుంచే సమగ్ర నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై గిరిజనుల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించబోనని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో స్పష్టంచేశారు. వైద్య ఆరోగ్య శాఖపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇకపై నెలకు ఒకసారి తప్పనిసరిగా సమీక్ష జరుపుతానని చెప్పారు. వనరులు పుష్కలంగా ఉన్నా చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ముందుకు వెళ్ళలేకపోతున్నారని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను మందలించారు. యన్టీఆర్ వైద్య పరీక్షల ద్వారా ఇప్పటివరకు 40 లక్షల 90 వేలమందికి కోటీ 46 లక్షల 80 వేల 323 పరీక్షలు నిర్వహించామని అధికారులు వివరించారు. ఎన్ని పరీక్షలు చేశామన్నది లెక్కలు చెబితే కాదని, ఆ పరీక్షలు రోగికి సరైన సమయంలో చేసి తగిన ఫలితాలు సాధించామా లేదా అన్నదే ముఖ్యమని అన్నారు. ప్రజలు సంతృప్తి చెందడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ఎక్కడ, ఎలా పనిచేస్తున్నాయో అందరికీ తెలిసేలా ఆన్‌లైన్‌లో వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంతాలలో పెద్దఎత్తున అవగాహనా కార్యక్రమాలు చేపట్టామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్రామాల్లో వీధులు పరిశుభ్రంగా ఉంచేలా చూస్తున్నామని, ఎప్పటికప్పుడు మురుగు కాలువలు శుభ్రం చేయిస్తున్నామని చెప్పారు. అలాగే, ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందేలా చర్యలు తీసుకున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

గత ఏడాదితో పోలిస్తే, ఈ సంవత్సరం మలేరియా, డెంగ్యు కేసులు తగ్గించగలిగామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరింత మెరుగ్గా పనిచేసి అర్యోగ్య సూచికలో అభివృద్ధి సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. పలు కారణాలతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని చెబుతూ, కారణం ఏదైనా, ఎంత వేగంగా స్పందించామనేదే ముఖ్యమని అన్నారు. ప్రతి అధికారి, వైద్యుడు, సిబ్బంది తమతమ విధులను సక్రమంగా నిర్వహించాలని, విధుల్లో అలసత్వాన్ని ఊరుకునేది లేదని తేల్చారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజల వైద్య రికార్డులను నిర్వహించాలని, అన్ని రికార్డులను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చెప్పారు. ముందస్తు వ్యాధి నిరోధక చర్యలు సమర్ధంగా చేపడితే వ్యాధులు తలెత్తే అవకాశమే లేదని అన్నారు.

ఐటీడీఏ పరిధిలోని గ్రామాలలో ప్రజారోగ్యం విషయంలో మరిన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, రహదారుల సమస్యలు ఇంకా కనిపిస్తున్నాయని, ఆయా ప్రాంతాలకు సమయానికి చేరుకోలేకపోవడమే అతిపెద్ద సమస్యగా ఉన్నదని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసేందుకు నిపుణులైన వైద్యులు సుముఖత వ్యక్తం చేయడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అవసరమైతే ప్రభుత్వం ఈ విషయంలో విధాన నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. గిరిజన ప్రాంతాలలో వేగంగా వైద్య సేవలు అందించేందుకు బైక్ అంబులెన్సులు ప్రవేశపెట్టాలని సూచించారు. గిరిజన ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కచ్చితంగా 24 గంటలు పనిచేయాలని చెప్పారు.

ఇకపై ప్రతినెలా తప్పనిసరిగా సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ప్రకటించారు. వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న సర్వీస్ ప్రొవైడర్లు, నాలేడ్జ్ పార్టనర్లు ఒకే వేదికపైకి తీసుకురావాలని ఆదేశించారు. ఆసుపత్రుల వారీగా, పేషెంట్ల వారీగా వివరాలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి తీరాలన్నారు. ప్రజారోగ్యం విషయంలో పంచాయతీరాజ్, పురపాలక, వైద్య ఆరోగ్య శాఖలు కలిసి పనిచేయాలని సూచించారు. వచ్చే నెల నుంచి జనన, మరణ వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్ చేయాలన్నారు. స్వల్ప వ్యవధిలో పోష్టికాహార లోపం సమస్యను ఎలా రూపుమాపగలమో తగిన ప్రణాళికలతో రావాలని చెప్పారు.

# ఆనంద దీపావళి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



విశాఖపట్నం: ఈనెల 17,18 తేదీల్లో సాగరతీరంలో నిర్వహిస్తున్న ఆనంద దీపావళి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. పర్యాటకశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.శ్రీరాములు నాయుడు, జిల్లా పర్యాటక అధికారి పూర్ణిమ, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి బివిఎస్.రామ్‌ప్రకాష్‌లతో కలిసి కలెక్టర్ సాగరరం తీరంలో ఏర్పాటు చేస్తున్న పలు కార్యక్రమాల వేదికలను పరిశీలించారు. సుమారు 2వేల మంది మూగ, బధిర, అంధ, అనాధ బాలలతో నిర్వహించే ఈ ఆనంద దీపావళికి వేదిక విశ్వప్రియ ఫంక్షన్‌హాలు ఎదురుగా వున్న బీచ్‌లో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 17వతేదీన ఈ ఆనం దీపావళి వేడుకల్లో పాల్గొంటారన్నారు. ఈ వేడుకల సందర్భంగా స్టార్ హోటళ్లు, ప్రముఖ షాపింగ్ మాల్స్ వారి స్టాళ్లను పాండురంగాపురం బీచ్‌లో ఏర్పాటు చేసేందుకు కనీసం 30 స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ 30 స్టాళ్లను ఉచితంగా స్టార్ హోటళ్లు, షాపింగ్‌మాల్స్‌కు కేటాయించాలన్నారు. అనంతరం 17,18 తేదీల్లో సాయంత్రం 4గంటల నుండి రాత్రి 10గంటల వరకు నిరంతరాయంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఆనంద దీపావళి వేడుకలను పురస్కరించుకుని బీచ్‌రోడ్డుతో పాటు నగరంలోని పలు కూడళ్లను రంగు రంగుల దీపాలతో అందంగా అలంకరించాలని జివియంసి అధికారులకు ఆదేశించారు.

# ప్రతీ ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



మూడురోడ్ల కూడలిలో ప్రతిజ్ఞ చేసిన ప్రత్యేక అధికారి కె.శాస్త్రి

సబ్బవరం: మరుగుదొడ్డి నిర్మాణాలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి ఇంటికి మరుగుదొడ్డిలను నిర్మించుకోవాలని మండల ప్రత్యేక అధికారి కె.శాస్త్రి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి వెలుగు సంఘాల ఆధ్వర్యంలో మూడు రోడ్లు కూడలి వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. మూడు రోడ్ల కూడలిలో మానవహారంగా నిల్చుని స్వయం సహాయక సంఘాల వారు స్వచ్ఛ భారత్ కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిధిగా ప్రత్యేక అధికారి కె.శాస్త్రి పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. గ్రామాల్లో కూడా పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. 2018 మార్చి నాటికి ప్రతి గ్రామం బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రజలను కోరారు. బహిరంగ మల విసర్జన చేయరాదు. మరుగుదొడ్డిల నిర్మాణాలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను వెలుగు ద్వారా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆర్ఆర్.కె. నర్సింగ్‌రావు, వ్యవసాయ అధికారి శ్రీదేవి, బాబూరావు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# శతశాతం ఓడిఎఫ్ సాధించాలి

## ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు

పరవాడ : వచ్చే ఏడాది మార్చి 31లోగా మండలంలో శతశాతం ఓడిఎఫ్ సాధించాలని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు పిలుపు నిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని వాడచీపురుపల్లి, నాయుడు పాలెం, కలపాక, కన్నూరు పంచాయితీల్లో మరుగుదొడ్లు నిర్మాణంతో పాటు వాటి వాడకంపై పలు సహాయక సంఘాలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా వాడచీపురుపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేలా చూడాలని, గ్రామాల్లో ఆరుబయట మలవిసర్జన నియంత్రించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా వుంటారన్నారు. ఓడిఎఫ్ మండలంగా సాధించేందుకుగాను ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో అధికారులు, డ్వాక్రా సంఘాలు, గ్రామ సమైఖ్య సంఘాలతో చేతి ప్రతిజ్ఞ చేశారు. వీరంతా మానవహారంలా ఏర్పడి గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. వెలుగు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, వెలుగు ఏపీఎం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరీశుని దర్శించుకున్న రైల్వే ఎస్పీ



సింహాచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామి వారిని విజయవాడ రైల్వే ఎస్పీ కెవి మోహనరావు ఐపీఎస్ తదితరులు దర్శించుకున్నారు . తొలుత ఆయనకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎంవికె ఆచార్యులు పూల మాలవేసి ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ముందుగా ఆయన కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. తరువాత వేదనదాల నడుమ బేడా చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. తరువాత సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే

# పేద ప్రజల సమస్యలు తీరిపోతాయి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

విశాఖపట్నం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజల సమస్యలు తిరిపోతాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అబిప్రాయపడింది. గురువారం 39వ వార్డు చిట్టిబాబుకాలనీలోని వైఎస్ఆర్ కుటుంబం కార్యక్రమంలో 39వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మాజి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పధకాలన్ని అమలోనికి వస్తాయని అన్నారు. అనాడు పేద వారి సంక్షేమమే ధ్యేయంగా మాజి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పని చేసారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అదిశగా కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు కాలనీలోని ఇంటింటికి వెళ్ళి కర కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలామణి, కొండమ్మ, నందిని, ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ మండలానికి రూ.6కోట్లు



రుణమాఫీ జాబితాను అందజేస్తున్న దృశ్యం

మాడుగుల : మాడుగుల మండలానికి 2650 మంది రైతులకు సంబందించి ఆరు కోట్లు రూపాయిలు మాంజూరు ఆయిందని మండల వ్యవసాయ అధికారి ఏ రమేష్ బాబు తెలిపారు. గురువారం మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా ఆయన మండల టిడిపి అద్యక్షుడు రామారావు, సర్పంచ్ సుర్ష్ కుమార్‌లకు రుణమాఫీ రైతుల జాబితాను అందజేసారు. మూడోవిడత రుణమాఫీని పొందడానికి రైతులుకు గత ఏడాది అందించిన రైతు రుణవిమోచన పత్రం, ఆధార్‌కార్డును అయా బ్యాంక్‌ల వద్ద కు తీసుకువెళ్లి నమోదు చేయించుకోవాలన్నారు. గురువారం మండలంలోని డి గోడివాడ, శంకరం,తాటిపర్తి ,గాదిరాయి గ్రామాలకు రుణమాఫీల జాబితాలను అందించడం జరిగిందని ఏవో రమేష్ బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు నాయుకులు కలిమిరాము,జాజిమొగ్గల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో జగన్ అన్న వస్తున్నాడు

## పూడిమడక శివారు కడపాలెంలో ఇంటింటికీ వైఎస్ఆర్ కుటుంబం



అచ్యుతాపురం: జగనన్న నవరత్నాలతో వస్తున్నాడని మంచి రోజులు వస్తున్నాయని వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రదాన కార్యదర్శి చోడిపల్లి అప్పారావు అన్నారు. గురువారం పూడిమడక గ్రామ శివారు కడపాలెంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, పోలింగ్ బూత్ కమిటీ కన్వీనర్‌లతో కలిసి విస్తృతంగా వైఎస్ఆర్ కుటుంబం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఇంటింటికీ తిరిగి నవరత్నాల పతకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ ఇప్పటి వరకూ పూడిమడక పంచాయితీలో 2500 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారన్నారు. వైఎస్ఆర్ కుటుంబం కార్యక్రమమునకు మంచి స్పందన వస్తుం దన్నారు. టిడిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామంలో అదికార పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు తెలియ జేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వానికి ఓట్లువేసి మోసపోయామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చేపల వెంకటరమణ, గ్రామ పార్టీ అద్యక్షులు మేరుగు అప్పలనాయుడు, బూత్ కమిటీ కన్వీనర్లు చోడిపల్లి పెంటయ్య, ఎరిపల్లి ముత్యాలు, మేరుగు దానయ్య, మేరుగు నాగూర్ రాజు, ఎరిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వరస్వామి వారి విగ్రహ ప్రతిష్ట



తవ్వవానిపాలెం :తవ్వవానిపాలెం గ్రామంలో ఆలయ నిర్మాణకర్త బోకం శ్రీనివాస్, ధర్మకర్త బోకం బాలు ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీశ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి వారి విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన ముఖ్య అతిథులు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొక్కాకుల వెంకటరావు, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవిందు, తవ్వవానిపాలెం సర్పంచ్ బోకం అప్పలనాయుడు, గ్రామ ప్రజలు పాల్గొ న్నారని బోకం శ్రీనివాస్ యూత్ తెలియజేశారు.

## సింహగిరీశుని నిత్యాన్నదాన ప్రసాదానికి

# రూ.2 లక్షలు విరాళం

సింహాచలం : సింహాద్రినాధునికి విరాళంగా రూ.1,00,000/- లు విశాఖ వాస్తవ్యులు కె లక్ష్మీభరత్ , అదేవిధంగా ప్రహల్లాదపురం నివాసి ఆనంద్ సబుతో రూ. 1,00,000/-లు చెక్కు రూపంలో ఆలయ సహాయ కార్య నిర్వాహణాధికారి ఎంవికె ఆచార్యులకు అందించారు. ఆలయ మర్యాదలప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డిడి రూపేణావిరాళం ఇచ్చినా సంబందిత అధికారి వద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని ఓప్రకటనలో అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుంది. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్ కు సంప్రదించవచ్చు లేదంటే నేరుగా మమ్మల్ని అంటే దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరని కార్యనిర్వాహణాకారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ కోరారు.

## తెగుళ్ల పట్ల రైతులు

# అప్రమత్తంగా ఉండాలి

మాడుగుల : ప్రస్తుతం వరిచేళ్లకు తెగుళ్ల ఆశించడం వలన రైతులు అప్రమత్తంగా ఉండాలని లేకుంటే పంట నాశనం అవుతుందని మండల వ్యవసాయ అధికారి ఏ రమేష్ బాబు తెలిపారు.గురువారం అయన మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు కురువడం వలన పంటలకు తెగుళు వస్తున్నాయన్నారు. అకుముడత తెగులు,ఉలికొడు తెగులు, దోమపోటు, పొడతెగులు వంటి తెగుళ్ల ఎక్కువగా సోకుతున్నాయన్నారు. వీటి నివారణకు కార్టాఫ్ హైడోక్లోరైజ్, కార్బోఫ్యూరాన్ త్రిజిగులికలు, ఎసిఫేట్500, హెక్సాకోనాజోల్ మందులును పిచికారి చేయవలసి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు తమ కార్యలయాన్ని గాని, తమను 8886614081 అనే ఫోన్‌లో గాని సంప్రదించాలని అయన కోరారు.

# తారురోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం ఆందోళన



మాడుగుల: మండలంలోని ఘాటీరోడ్డు జంక్షన్ నుండి కింతలి గ్రామం వరకు శిధిలమైన తారురోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం నాయకులు గురువారం జంపెన గ్రామం ఆర్అండ్‌బి రోడ్డుపై ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు డి.వెకన్న, గోవిందరావులు మాట్లాడుతూ ఘాటీరోడ్డు సెంటర్ నుండి కింతలి వరకు ఉన్న ఆర్అండ్‌బి రోడ్డు పై నిత్యం గ్రానైట్ లారీలు తిరగడం వల్ల రోడ్డు పూర్తిగా శిధిలమైందన్నారు. ఈ తారరోడ్డు గుండా నిత్యం 70 గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. రోడ్డు శిధిలం కావడం వలన గర్భినీలకు, రోగులకు రోడ్డుగుండా తీసుకెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొండలును, ప్రకృతిని, పర్యావరణాన్ని నాశనం చేస్తున్న గ్రానైట్ లైసెన్స్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఘాటీరోడ్డు -కింతలి తారురోడ్డు నిర్మాణానికి 20 కోట్లు నిధలు మంజూరు చేసి రోడ్డును పునరిద్దరించాలని, లేకపోతే తమ పోరాటాన్ని మరంత ఉదృతం చేస్తామని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జిల్లా కళకారుల సంఘం అద్యక్షుడు అప్పారావు, యన్నంశెట్టి సీతరాం, కార్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని సహించేది లేదు

- అవినీతి అధికారుల సమాచారం అందించడానికి ప్రత్యేక వాట్సాప్ నెంబర్
- లంచం తీసుకుంటూ దొరికిపోయిన సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్
- భూ సమస్యల పరిష్కారానికి ఈనెల 20 నుండి ఎంజాయ్‌మెంట్ సర్వే
- గ్రామ సభల్లో 1బి ని డిస్‌ప్లే చేసి తప్పులను సవరిస్తాం
- పాత్రికేయుల సమావేశంలో స్పష్టం చేసిన జేసీ సృజన



విశాఖపట్నం: ప్రభుత్వ అధికారులకు వారి హోదాను బట్టి చక్కటి వేతనాలు అందుతున్నాయని, అవినీతికి పాల్పడి ప్రజలను పీడించడం తగదని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించవలసిందేనని సంయుక్త కలెక్టరు డా.జి.సృజన అన్నారు. గురువారం ఆమె కార్యాలయంలో జేసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న వల్లేశ్వరరావు వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్ భూమిగా మార్చేందుకు జేసీ, ఆర్‌డిఓల పేరుతో లక్షన్నర డిమాండ్ చేసి లంచం తీసుకుంటూ దొరికిపోయారని, ఈ వీడియో చూసిన వెంటనే అతనిని సస్పెండ్ చేశామని, అనకాపల్లి పోలీసు స్టేషను నందు క్రిమినల్‌కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అవినీతికి పాల్పడే వారు ఎలాంటి వారైనా వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. అవినీతికి పాల్పడి లంచం అడిగే వారి సమాచారాన్ని ఎవరైనా అందించాలని, దాని కోసం ఒక ప్రత్యేక వాట్సాప్ నెంబరు 91000 65875కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. అదేవిధంగా కలెక్టరేట్‌లోని కమాండ్ కమ్యూనికేషన్ కేంద్రం నెంబరు 1800 4250 0002కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా రెవెన్యూ రికార్డులను స్వచ్ఛీకరించడం జరుగుతోందని, ఈ నెల 20 నుండి ఎంజాయ్‌మెంటు సర్వేను చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో 1బి న డిస్‌ప్లే చేసైఇ, తప్పులను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుం టున్నామన్నారు. మొదటిదశలో నర్సీపట్నం, అనకాపల్లి, విశాఖపట్నం రెవెన్యూ డివిజన్లకు చెందిన 26 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడు తున్నా మన్నారు. విశాఖపట్నం రెవెన్యూ రికార్డులను రానున్న 4 నెలల్లో పునరుద్ధరించడం జరుగు తుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి హాజరైనారు.

# విజయభాను

## సంపాదకీయం

### సారూప్యతతో బాలికావిద్య

భారతీయ బాలికలు, బాలురకు సమానంగా విద్యాభివృద్ధి సాధించడం అబ్బురపరుస్తున్నది. ఎన్నో దశాబ్దాలుగా తీరని ఆకాంక్షగా ఉన్న బాలికా విద్య ఇప్పుడు వాస్తవం కాబోతున్నది. దేశంలోని మొత్తం విద్యార్థుల సంఖ్యలో బాలికల శాతం 48కి చేరుకున్నదని కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ నివేదిక తెలియజేయటం సంతోషదాయకం. ఇది దేశాభివృద్ధిలో విప్లవాత్మక పరిణామం. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే కాలానికి అక్షరాస్యతలో దేశం దయనీయస్థితిలో ఉండేది. ఇక మహిళా అక్షరాస్యత గురించి చెప్పాల్సిన అవసరం లేదు. నాడు మహిళల్లో అక్షరాస్యత మూడు నాలుగు శాతం కన్నా ఎక్కువ లేదు. అలాంటి సామాజిక స్థితి నుంచి నేడు బాలికలు అక్షరాస్యతలో సమానస్థాయికి చేరుకున్నారు. డిగ్రీ, పీజీ చదువుల్లో బాలుర కన్నా బాలికల శాతమే ఎక్కువగా ఉంటున్నదని ఇటీవలి అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సాధించిన గొప్ప ఫలితమనేది అంగీకరించక తప్పదు. దేశం ఎన్ని సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ, ప్రణాళికతో కార్యక్రమాలు రూపొందించి అమలుచేయటం ద్వారా అద్భుత ఫలితం సాధించగలిగాం. బాలికలకు అవకాశాలను అందుబాటులో ఉంచటంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యూఎన్ఎఫ్‌పీఏ) కూడా కొనియాడింది. అలాగే యువత స్థితి మెరుగుపరిచే విధానాల అమలులో భారత్ ఒక ఉదాహరణ అని ది స్టేట్ ఆఫ్ పాపులేషన్-2016 తన నివేదికలో శ్లాఘించటం మన నిబద్ధతకు నిదర్శనం. బాలికలు విద్యావంతులు కావడానికి అనేక అవరోధాలు ఉన్నాయి. అనేకానేక సామాజికార్థిక అంశాలతో పాటు, మూఢాచారాలు కూడా కారణం. ఆడపిల్లలు గడప దాటడమే తప్పని భావించే కాలాన్ని దాటి ఎంతో దూరం వచ్చాం. ఆడపిల్లలు చదువులతో ఊర్లు ఏలేదుందా, రాజ్యాలు పాలించేది ఉందా, ఓ ఇంటికి సాగనంపడమే కనుక, చదువుల కోసం ఖర్చు చేసుడెందుకు అనే దురభిప్రాయాలు ఉండేవి. ఒకే ఇంట్లో ఆడ, మగ శిశువుల మధ్య వ్యత్యాసం కొనసాగింది. ఇలాంటి సామాజిక పరిస్థితుల్లోంచి బాలికా విద్య విషయంలో ప్రభుత్వాలు పట్టువిడువకుండా చేసిన ప్రయత్నాలు, ప్రచార కార్యక్రమాలు పోషించిన పాత్ర అద్వితీయమైనది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1988నుంచి జాతీయ అక్షరాస్యతా కార్యక్రమాన్ని చేపట్టాయి. ఇది కొనసాగుతుండగానే 2000 సంవత్సరంలో సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామస్థాయి నుంచి బడి ఈడు పిల్లలంతా పాఠశాలల్లోనే ఉండేట్లు చర్యలు తీసుకున్నారు. గత ముప్ఫై ఐదేండ్ల కాలంలో 64కోట్ల మంది చదువటం, రాయటం నేర్చుకున్నారు. గతంతో పోలిస్తే అక్షరాస్యత రెట్టింపయ్యింది. యునెస్కో గణాంకాల ప్రకారమే 1981లో 29.3 కోట్లమంది అక్షరాస్యులుంటే, అది 2015 నాటికి 93.1 కోట్లకు చేరుకున్నది. మొత్తంగా అక్షరాస్యత పెంచటం కోసం కార్యక్రమాలు రూపొందిస్తూనే, బాలికా విద్యకోసం ప్రత్యేక కృషిచేశారు. ముఖ్యంగా 1990 దశకం నుంచి దేశంలో వచ్చిన విప్లవాత్మక పరిణామాలు కూడా మహిళా సాధికారతకు ఊతమిచ్చాయి. మహిళలు పురుషులతో సమానస్థాయిలో ఉద్యోగాల నిర్వహణలో రాణించి, ఆ పదవులకే వన్నె తెచ్చారు. ఒకానొక దశలో బడా కార్పొరేట్ కంపెనీలు సైతం మహిళా ఉద్యోగుల వైపే చూసే స్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అక్షరాస్యతపై, ముఖ్యంగా బాలికా సంక్షేమంపై ప్రత్యేక కృషి చేస్తున్నది. కేజీ టు పీజీ దాకా ఉచిత విద్యమొదలు, రాష్ట్రంలో ఆసరా పథకం తర్వాత అతిపెద్దది సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమ పథకమే. దీనిలో భాగంగా రాష్ట్రంలోని 31,711 ప్రధాన అంగన్ వాడీ కేంద్రాలు, 3,989 మినీ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా మాతా, శిశువులకు సమగ్ర పౌష్టికాహారం అందిస్తూ ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రారంభిస్తున్నది. అక్కడినుంచే శిశువుల ఆరోగ్య స్థితిగతులు, ఎదుగుదలను పొందుపర్చే పిల్లల అభివృద్ధి పుస్తకాలను రూపొందించి ప్రతి శిశువు ఆరోగ్యంగా రూపుదిద్దుకునేందుకు కృషి చేస్తున్నది. క్రీడారంగంలో ఉన్నత శ్రేణికి చేరిన సానియా, సైనా వంటి క్రీడాకారిణులను సత్కరించడం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలను చూసి తల్లిదండ్రులు గర్వపడాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. దీనివల్ల బాలికలంటే చిన్నచూపు పోయింది. ఆడపిల్ల పుడితే సంతోషించి, చదివిస్తున్నారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా బాలికల కోసం 500 గురుకులాలు ప్రారంభమయ్యాయి. దేశ చరిత్రలోనే ఇదొక అసాధారణ ఘట్టంగా చెప్పుకోవచ్చు. ఇవన్నీ బాలికా విద్యపట్ల ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనంగా భావించాలి. బాలికల విద్య విషయంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకమైనది.

## గుడివాడ అప్పన్న కళ్యాణమండపంలో అగ్రిగోల్డ్ బాదితుల సదస్సు




సింధియా: జీవీయంసీ 48వ వార్డు ఇండస్ట్రియల్ కాలనీ గుడివాడ అప్పన్న కళ్యాణ మండపంలో గురువారం అగ్రీ గోల్డ్ బాధితుల సదస్సును నిర్వహించారు. మల్కాపురం సి.ఐ. కేశవరావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ సదస్సును నిర్వహించడం జరిగిందని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల వివరాలు సేకరించామని, వారి వద్దఉన్న పత్రాలను పరిశీలించి ఓ నివేదిక తయారు చేసి ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 2911మంది అగ్రిగోల్డ్ బాధితులు తమ స్టేషన్‌లో వివరాలను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,అధిక సంఖ్యలో అగ్రి గోల్డ్ బాధితులు పాల్గొన్నారు

## గోతులు పూడ్చి వేతతో సమస్య తీరుతోందనుకుంటే.. మరింత తీవ్రమైంది

పరవాడ : గొయ్యి పూడ్చి వేతతో సమస్య తీరుతొందనుకుంటే.. ఆ సమస్య మరింత తీవ్రమైంది. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది అన్న చందంగా తయారైంది పరవాడ సబ్ స్టేషన్ కూడలిలోని పరిస్థితి. ఇక్కడ ఏర్పడ్డ ప్రమాదకరమైన గొయ్యిని నాటకీయ పరిస్థితులలో పూడ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆ పనులతో సమస్య పరిష్కారం కాకపోగా మరో కొత్త సమస్య తలెత్తింది. ఇటుగా రాకపోకలు సాగించే వాహనాలు ఈ కూడలికి వచ్చే సరికి మోకాళ్ల లోతులో కూరుకుపోయి రహదారికి అడ్డంగా నిలిచిపోతున్నాయి. వేరే గత్యతరం లేని ఆ వాహన డ్రైవర్లు జేసీబీలను తీసుకు వచ్చి వాటిని బయటకు తీసేందుకు నానా తిప్పలు పడుతున్నారు. అవగాహన లేకుండా ఎంతో ఆర్భాటంగా చేసిన ఈ మరమత్తు పనులు మరిన్ని కొత్త కష్టాలను తెచ్చి పెడు తున్నాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు. గోతులలో నిలిచిపోయిన బురద నీటిని తొలగించకుండా గ్రావెల్ వేయడంతో పాటు రోలింగ్ లేకుండా పనులు ముగించడమే ఇందుకు కారణమని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్.అండ్.బీ అధికారులు కలుగ జేసుకుని ఈ కూడలిలోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహన దారులు కోరుతున్నారు. లేకపోతే మరిన్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో రోడ్డును బాగుచేస్తారో లేక మరమ్మతులతు మంత్రంగా రోడ్డుకు మర మ్మత్తులు చేపడతారోవేచి చూడవల్సింధే!

## ప్రయాణీకులకు మైక్యూర్ ఆసుపత్రిచే ఉచిత వైద్య సేవలు




విశాఖపట్నం : మైక్యూర్ ఆసుపత్రి ఉచిత వైద్య సేవలను గత రెండు రోజులుగా ఏ.పీ.స్.ర్.టీ.సి. ద్వారకా బస్టాండ్‌కు వచ్చు ప్రయాణికులకు కల్పించారు. ఈ ఉచిత వైద్య సేవలను సుమారు 350 మంది ప్రయాణికులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో బి.పి మరియు మధుమేహ నిర్ధారణ పరీక్షలను మైక్యూర్ ఆసుపత్రి నిర్వహించారు. అందరికీ ఆరోగ్యం పై అవగాహన కలగాలని ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు తమ ఆసుపత్రి చేస్తున్నట్టు యాజమాన్యం తెలిపింది. ఈ అవకాశాన్ని కల్పించి నటువంటి ఆర్.టీ.సి. రీజినల్ మేనేజర్ సుదేష్ కుమార్‌కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ తరహా పరీక్షలను ప్రతి ఆరు నెలలకు ఒక్కసారైనా ప్రతి ఒక్కరు చేసుకోవటము ఎంతగానో అవసరమని నిర్వాహకులు తెలియజేశారు. శిబిరంలో సిటీ ట్రాఫిక్ మేనేజర్ సత్య నారాయణ, ఆసుపత్రి సిబ్బంది శిరీష, గౌరినాయుడు, సురేష్‌లు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఓడిఎఫ్ అవగాహన సదస్సులు



మాట్లాడుతున్న సర్పంచ్ సురేష్ కుమార్

మాడుగుల : అన్ని గ్రామాలు ఓడిఎఫ్ (మలవిసర్జన రహిత )గా మారలన్న ప్రభుత్వ లక్ష్యంపై మండలంలోని అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని ఎం.కోడూరు, డి గోడివాడ గ్రామాల్లో అయా పంచాయితీల ఆద్వర్యంలో గ్రామస్తులకు ఓడిఎఫ్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఈవోపిఆర్‌డి అప్పారావు, మండల టిడిపి పార్టీ అద్యక్షుడు మజ్జి రామారావు, సర్పంచ్ సురేష్ కుమార్ లు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని గ్రామాలను మలవిసర్జన రహిత గ్రామాలుగా చేయాలన్న ఉద్దేశ్యంతో మరుగుదోడ్లు లేనివారికి రూ.15 వేలు రూపాయిలు మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు మరుగుదోడ్లు నిర్మించుకోలేని పరిస్థితిలో స్థలం చూపిస్తే గుత్తేదారలు చేత మరుగుదోడ్లు నిర్మించి ఇస్తుందన్నారు. గ్రామంలో మరుగుదోడ్లు లేని ప్రతీ ఒక్కరు ఈఆవకాశాన్ని ఉపయోంచుకోవాలని, వీటి కోసం తమను సంప్రదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారిణి భవ్య, వార్డు మెంబర్లు ,ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమయం (కవి సమయం)

### యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరి చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : అష్టమి ఉ.7.51; నవమి తె.5.12; పునర్వసు ఉ.11.19; రా.వ.6.50ల 8.20

శుక్రవారం 13-10-2017

**మేషం:** రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపా రులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

**వృషభం :** రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

**మిథునం :**వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పి స్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

**సింహం :** బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

**కన్య :**కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

**తుల :** ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేష జాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

**ధనుస్సు :** ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రతా సహాయం అర్థిస్తారు.

**మకరం :** వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం :** ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెల కొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందు లంతగా ఉండవు. ఉపాధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

**మీనం :** బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుం బీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది.

## అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణ భక్తులు పెట్టుకునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమిటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్త్రగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## మండలంలో 1462 అగ్రిగోల్డ్ బాధితులు



నాతవరం : మండలంలో 1462 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ తెలిపారు. ఈ మేరకు గురువారం పోలీస్‌స్టేషన్ వద్ద బాధితుల నుండి బాండ్లు, రసీదులు, ఆధార్ కార్డు నకళ్లను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అగ్రిగోల్డ్ బాధితుల నుండి రసీదులు, బాండ్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమంను ప్రభుత్వం చేపడుతుందన్నారు.

# పిహెచ్‌సికి ప్యాన్ వితరణ

రావికమతం : కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గ్రామానికి చెందిన శివసాయి క్లినికల్ ల్యాబ్ సభ్యులు అరుణ్‌కుమార్ ప్యాన్ వితరణ చేశారు. గురువారం డాక్టర్ నరేంద్రకుమార్‌కి అందజేశారు. పిహెచ్‌సిలో ఆపరేషన్ థియేటర్‌కి రూ.40వేల లైట్‌ను ప్రభుత్వం అందించగా దానికి ఏసి, ప్యాన్ అవసరం ఉండగా ప్యాన్‌ను అరుణ్‌కుమార్ అందజేశారని వైద్యులు తెలిపారు. పిహెచ్‌సి అభివృద్ధికి ఇలాటి దాతలు సహకారం ఎంతైనా అవసరమని నరేంద్రకుమార్ తెలిపారు.

## ప్రతిభ అవార్డుకు ఆరుగురు ఎంపిక

కోటవురట్ల : మండలం నుండి 2016-2017 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు ఎంఇఒ దాసు తెలిపారు. కోటవురట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి ఎం.వాణి సుదీర, బత్తుల రాంబాబు, రేగటి అనూష, జల్లూరు జిల్లా పరిషత్ నుంచి చెల్లూరి వాసవి, పెదపూడి సాయిలక్ష్మి, పాములవాక విజయకుమారి ఎంపికైనట్లు తెలిపారు. వీరికి 15.10.17న విజయవాడ ఇందిర ప్రియదర్శిని స్టేడియంలో 20వేలు నగదు పురస్కారం ఒక ట్యాబ్ దృవపత్రం అందుకోనున్నట్లు తెలిపారు.

# పాడి రైతులకు చెక్కుల పంపిణీ

యలమంచిలి రూరల్ : విశాఖ డెయిరీ పాడి రైతులకు సంస్థ అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంహెచ్ ట్రస్టు సిఈవో ఆడారి ఆనందకుమార్ అన్నారు. యలమంచిలి యూనిట్ కార్యాలయంలో రైతులకు బీమా చెక్కులు పంపిణీ చేసిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. సకాలంలో పాడి పశువులకు వ్యాక్సిన్, డీవార్మింగ్ మందులు వేయించాలన్నారు. పాడి పశువుల కొనుగోలుకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 63 మంది రైతులకు రూ.16లక్షల రూపాయలు చెక్కులను అందించారు. సంస్థ అధ్యక్షుడు ఎఎంజి.రాము ఉన్నారు.

## ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నర్సీపట్నం : 18 నుంచి 30 ఏళ్ల లోపు యువతీయువకులకు హాస్పిటాలిటీ, ఆటోమొబైల్, ఎలక్ట్రీషియన్, బ్యూటీ, హెల్త్‌కేర్ కోర్సులలో శిక్షణ ఇవ్వడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రథమ ఎడ్యుకేషనల్ పౌండేషన్ నిర్వాహకురాలు పిఎస్.ప్రసన్న తెలిపారు. ఈ మేరకు ఆమె విలేకరులతో మాట్లాడారు. రెండు లేదా మూడు నెలల ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజనం సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9581489837 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

# కౌలు రైతులకు రుణాలు అందజేత



రావికమతం : కొత్తకోట పిఎసిఎస్ ద్వారా కౌలు రైతులకు 10లక్షలు రుణాలు అందించామని పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్ముడు సత్యదేవ తెలిపారు. సంఘం కార్యాలయంలో గురువారం జామంట్ లయబెలిటి లమ్‌జివిబి గ్రూపుల ద్వారా మంజూరైన రూ.10లక్షల రుణాలను 20 గ్రూపులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలన్న సంకల్పించడంతో నేటి వరకు సంఘంలో ఎటువంటి రుణాలు పొందినవారికి ఈ రుణాలు అందించామన్నారు. అలాగే భూమి ఉన్న రైతులకు ఈ నెల 5వ తేదీన సుమారు రూ.60లక్షలు కొత్త అప్పులు అందించామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. సుమారు 7కోట్లు రూపాయల వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు అందించామన్నారు. సభ్య రైతుల సహకారంతో 40లక్షలు డిపాజిట్లు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సిఇఒ గుర్రాల రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్టుపల్లి పాఠశాలలో వార్షిక తనిఖీలు



నర్సీపట్నం : వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సీపట్నం మండల విద్యాశాఖాధికారి జి.సాయి శైలజ మండలంలోని చెట్టుపల్లి ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అన్ని రికార్డులు, విద్యార్థుల విద్యాస్థాయిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఆంగ్ల సబ్జెక్టులో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా స్వేచ్ఛ విద్యాలయం కార్యక్రమం అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆమె వెంట సిఆర్పీలు రుత్తల రాజాచంద్ర, పి.వెంకట్రావు ఉన్నారు.

## టెక్నోజెన్ ఇనిస్టూట్ ప్రారంభం

నర్సీపట్నం : నర్సీపట్నం ఎస్‌కెపిటి ప్రాంతంలో టెక్నోజెన్ ఇనిస్టూట్ ఆఫ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌ను నర్సీపట్నం టౌన్ సిఐ ఎస్.సింహాద్రినాయుడు గురువారం ప్రారం భోత్సవం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య అందరికి అవసరమన్నారు.

దీని ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇనిస్టూట్ నిర్వాహకులు వెంకట్, సురేష్‌లు పాల్గొన్నారు.



కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సిఐ సింహాద్రినాయుడు

# డీలర్ల పోస్టులు భర్తీచేయాలి

వృద్ధులకు రేషన్ సరుకుల సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూడాలి

: పౌరసరఫరాల డైరక్టర్ రవిబాబు

జాయింట్ కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సులో ఆదేశాలు






విజయనగరం : చౌకధరల దుకాణాల నుండి రేషన్ సరకులు పొందడంలో బయోమెట్రిక్ విధానం కారణంగా వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల డైరక్టర్ రవిబాబు జాయింట్ కలెక్టర్‌లను ఆదేశించారు. కొందరు వృద్ధుల వేలిముద్రలు గుర్తించడంలో సమస్యల కారణంగా కొన్ని చోట్ల రేషన్ సరుకులు అందజేయడంలో సమస్యలు వచ్చాయని, గ్రామాల్లో కార్డుదారులను గుర్తించడంలో ఏమైనా సమస్యలు వుంటే వి.ఆర్.ఓ.లు వారిని ధ్రువీకరించాలని సూచించారు. పౌరసరఫరాలకు ససబంధించిన అంశాలపై పౌరసరఫరాల డైరక్టర్ గురువారం జాయింట్ కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాల్లో ఖాళీగా వున్న రేషన్ డీలర్ల పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఐదు కిలోల బరువు గల గ్యాస్ సిలిండర్ల సరఫరాను వేగవంతం చేయాలన్నారు. కోర్టుల్లో పెండింగులో వున్న పౌరసరఫరాలకు సంబంధించిన వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావినతుల పరిష్కారంపై దృష్టిసారించాలని కోరారు.

జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, జిల్లా పౌరసరఫరాల అధికారి జె.శాంతికుమారి, ఏ.ఎస్.ఓ.లు ఎస్.ఎస్.ఆర్.సత్యనారాయణ రాజు, ఆర్.సూర్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం నిర్వీర్యం కాకుండా చూడాలి


## సామాజిక వేత్త సన్ మూర్తి



విశాఖపట్నం : సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుచేయడం ద్వారా పనుల్లో నాణ్యతను సాధిచడం, లోపాలు నియంత్రించడానికి మార్గం ఏర్పడుతుందని ప్రముఖ సామాజిక వేత్త సన్ మూర్తి పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 12 ఏళ్ళ పూర్తవుతున్న సందర్భం లో ఆంధ్ర విశ్వ విద్యాలయం లో విద్యార్థులకు అవగాహన కలిగించే కరపత్రాలను గురువారం సన్ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాతుతూ చట్టం అమలై పుష్కర కాలం పూర్తిఅయినా పౌరులు సమాచారం పొందేందుకు అర్హత కలిగి ఉన్నారనే విషయం ఇంకా చాలా మందికి అవగాహన లేదని అన్నారు. రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ఏర్పాటు లో తాత్సారాన్ని ఇటీవల హైకోర్టు ప్రశ్నించిందని, కమిషన్ లో మంచి వ్యక్తులను నియమించడం ద్వారా ప్రభుత్వం కోరుకుంటున్న ఆశయం నెరవేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు మేలు జరగడం తో పాటు ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు ఎంతమేరకు సద్వినియోగం అవుతున్నది అవగతం అవుతుందని అన్నారు. కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్ర సమాచార కమిషన్ లో కేసుల సంఖ్య కూడా గణనీయం గా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. తమ వంటి కొందరు సామాజిక కార్యకర్తల ప్రభావం గా ఇంకా ఈ చట్టం పరిధికి లోబడి కొందరు అధికారులు పనిచేస్తున్నారని అన్నారు. అధికారుల్లో జవాబు దారి తనానికి ఇది మంచి పరిణామనే విషయాన్నీ ప్రభుత్వం గుర్తించి తగు సమాచారం సకాలంలో అందించే విధంగా సంబంధిత అధికారులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి శాఖలో సమాచార హక్కు అధికారుల వివరాలు బోర్డు లో పెట్టాలని అన్నారు.

ఈ సమావేశం లో సామాజిక కార్యకర్తలు రాంప్రభు, ఎన్ బి మూర్తి, ప్రభాకర్, డి వి మూర్తి, తిలక్ తదితరులు పాల్గొన్నారు.


# రైళ్ల రాకపోకలకు అంతరాయాలు



అనంతగిరి. కేకేలలైన్‌లో రైళ్ల రాకపోకలు నిలిచిపోవడం పర్యాటక రైల్వే శాఖపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అరకు సందర్శకుల్లో అత్యధికమంది కొండ కోణల నడుమ సాగే రైలు ప్రయాణాన్ని ఆస్వాదించడానికి వస్తుంటారు. ఈ కాలములో పశ్చిమబెంగాళ్ నుంచి అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఈ సమయంలో కిరండూల్ పాసింజరు నిలిచిపోవడంవలన బెంగాళీయుల రాకపోకలు గణనీయంగా తగ్గిపోయింది. దీనివలన అరకు లోయ పర్యాటక రంగం తీవ్రంగా నష్టపోవలసివస్తుంది. మరోవైపు తూర్పు కోస్తా రైల్వే ఆదాయానికి జీవనాడిగా నిలిచిన రైలు మార్గములో సుదీర్ఘ కాలము రైళ్ళు ఆగిపోవడం వలన ఆ శాఖకు రోజుకు 8కోట్ల మేర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కే కే లైను మార్గంలో రోజుకు విశాఖపట్నం పోర్టుకు ఖనిజాన్ని తరలిస్తుంటారు. ఒక్కో రైలుకు 50లక్షలు చొప్పున 16 రైళ్ళ ద్వారా రైళ్ళశాఖకు 10కోట్ల ఆదాయం వస్తుంది. వంతెన పనులు పూర్తయి రైళ్ళ రాకపోకలు ఆరంభమయ్యేందుకు సుమారు 60రోజులు పైబడి వుండవచ్చని తూర్పు కోస్తా రైల్వేజోనల్ మేనేజర్ ఉమేష్ సింగ్ తెలిపారు. గురువారం ఈ ప్రమాద స్థలి చేరుకొని పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. వంతెన నిర్మించాల్సిన ప్రదేశంలో సుమారు 100 మీటర్లు ఎత్తునుంచి జలపాతం నీరు పడుతుండంతో పనులు చేపట్టడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిబ్బంది చెపుతున్నారు.

# వారంలో 350 మరుగుదొడ్లు నిర్మించాలి

- లక్ష్యాల సాధనకు గ్రామ, మండలాల వారీ ప్రణాళికలు రూపొందించుకోవాలి
- వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు



విజయనగరం : స్వచ్ఛ విజయనగరం సాధనలో భాగంగా ఆరుబయట మలవిసర్జన లేని జిల్లాగా విజయనగరంను రూపొందించేందుకు మండల స్థాయి అధి కారులంతా ఒక ప్రణాళికతో ముం దుకు వెళ్లాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మండలంలో సాధించాల్సిన లక్ష్యాలకు అను గుణంగా గ్రామ, మండలస్థాయి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే మార్చి నెలాఖరులోగా బహిరంగ మలవిసర్జన లేని జిల్లాగా రూపొందాలని నిర్దేశించినందున అంతకు ముందే తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి మండలంలో వారంలో 300 నుండి 350 మరుగుదొడ్లను నిర్మించడం ద్వారా వచ్చే డిశంబరు లేదా జనవరి నాటికి తమ లక్ష్యాలను పూర్తిచేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం, ఇ-ఆఫీస్, బయోమెట్రిక్ హాజరు తదితర అంశాలపై సమీక్షించారు. డెంకాడ, చీపురుపల్లి మండలాలు ఆరుబయట మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ముందున్నాయని, ఈ రెండు మండలాలు డిశంబరు నెలాఖరుకు ఓ.డి.ఎఫ్.(ఒపెన్ డిఫకేషన్ ఫ్రీ)గా రూపొందే అవకాశం వుందన్నారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలకు వాటిని నిర్మించుకొనేందుకు వీలుగా మంజూరు పత్రాలు తక్షణం అందజేయాలని, ఈనెల 15 నాటికి ప్రతి కుటుంబానికి మంజూరుపత్రం అందజేసి మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అన్ని మండల కార్యాలయాల్లో కూడా సిబ్బంది హాజరుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్ ఆదేశించారు. మండలసస్థాయి నుండి జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ వరకు పంపించే అన్ని ఫైళ్లను ఇకపై ఇ-ఆఫీస్ ద్వారా పంపించాలని, సంప్రదాయ పద్ధతిలో పంపించే ఫైళ్లను పరిశీలించడం జరగదని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీల్లో ముమ్మర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే విజయనగరంలో ప్రారంభించామని, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, నెల్లిమర్ల మునిసపాలిటీల్లో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఎన్నికల ప్రదానాధికారి శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటలకు అన్ని మునిసిపాలిటీల ఇ.ఆర్.ఓ.లు, మునిసిపల్ కమిషనర్‌లు, ఎన్నికల ఉప తహశీల్దార్లు హాజరు కావాలన్నారు. ప్రజల నుండి ప్రభుత్వానికి వివిధ మార్గాల్లో వచ్చే వినతుల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలని చెప్పారు. వినతుల పరిష్కారానికి ఒక నిర్ణీత వ్యవధిని ప్రభుత్వం నిర్ణయిస్తుందని, ఆలోగా పరిష్కరించని అధికారులపై పెనాల్టీ విధించే అంశం ప్రభుత్వ పరిశీలనలో వుందన్నారు. జిల్లాలోని వి.ఆర్.ఓ.లు, వి.ఆర్.ఏ.లంతా తప్పని సరిగా తమ ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి వుండాలని, లేనివారు వెంటనే నిర్మించుకోవాలన్నారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ సునీల్ రాజ్‌కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీలత, గ్రామీణ నీటిసరఫరా ఎస్.ఇ. ఎన్.వి.రమణమూర్తి, హౌసింగ్ పి.డి. రమణమూర్తి, డ్వామా పి.డి. రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాండ్‌ల పరిశీలన

దత్తిరాజేరు: పెదమానాపురం పోలీస్ స్టేషన్‌లో అగ్రిగోల్డ్ బాండ్‌ల పరిశీలన జరుగుతుంది. భూపాలరాజపురం, బలభద్ర రాజపురం గ్రామల అగ్రిగోల్డ్ బాండ్‌లు పరిశీలించారు. వెబ్‌సైట్ సర్వర్ అవ్వక చాలా నెమ్మదిగా ప్రోసస్ అవుతుందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ వాపోయారు.

**వేలం ప్రకటన**

**మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు వారి దివ్యసముఖంనకు**

**E.P No: 32/2016, O.S.143/2015**

బిట్వీన్ :-

బెవర వెంకట రమణ ...డిక్రీ హోల్డరు

మరియు

కర్రి చెల్లమ్మ ...జడ్జిమెంట్ డెటార్

ప్రజలందరికి యిందుమూలముగా ప్రకటించునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి జడ్జిమెంటు డెటార్‌కు సంబంధించినది. పై అమలు బాకి రాబట్టు నిమిత్తం పై కోర్టు వారిచే తే **23-10-2017ది ఉదయం 10-30 గంటల నుంచి** పై కోర్టులో బహిరంగంగా వేలం వేయుదురు. కాగా ప్రజలెవ్వరైన పాల్గొని వేలం పాట పాడుకోవచ్చునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :-

జిల్లా : విజయనగరం, మండలం : బొబ్బిలి, గ్రామం : బొబ్బిలి
వార్డు నెంబరు :5; బ్లాక్ నెంబరు : 17, తూర్పునకు దావాలవీధి రోడ్,
డోర్ నెంబరు : 17-84.
ఆస్తి వివరములు : ఆర్.సి.సి.స్లాబు ఇల్లు
కొలతలు : తూర్పు పడమరలకు : 22 అడుగులు
ఉత్తర దక్షిణలకు : 25 అడుగులు
మొత్తం : 61.11 స్వేర్ యార్డ్స్ 300 స్వేర్ ఫీట్.
హద్దులు :-
తూర్పు : తోట రమణ యొక్క ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు
దక్షిణం : ఇనిశెట్టి నరసింగరావు తాలుక పెంకిటి ఇల్లు,
పడమర : మున్సిపల్ రోడ్ ప్రక్క డ్రైనేజ్
ఉత్తర : డిటో.
డిక్రీ హోల్డర్ విలువ : రూ॥6,00,000/-
అమీను విలువ : రూ॥12,00,000/-

పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం

పి.మణికేశ్వర సాయి
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
బొబ్బిలి.

# విద్యార్థులు ఇంటింట ప్రచారం






యానాం : ఆడపిల్లలను కాపాడండి ఆడపిల్లలను చదివించండి అంటూ విద్యార్థులు ఇంటింట విస్తృత ప్రచారం గురువారం ఉదయం పాత బస్టాండ్‌లోని జిఎంసి బాలయోగా కాలనీ, ఓల్డ్ రాజవ్‌నగర్, ఫ్రాన్స్ తిప్పలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు విస్తృత ప్రచారం నిర్వహించారు. స్త్రీ మరియు శిశుసంక్షేమశాఖ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని పరిపాలనాధికారి దవులూరు సుబ్రమణ్యేశ్వరరావు, విద్యాశాఖ అధికారి కాలే శాయినాద్, మున్సిపల్ కమీషనర్ వి. గౌరీ సరోజినీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బేటీబచావో బేటీ పడావో కార్యక్రమం స్టికర్లను ఆటోలపై అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు అంగనవాడీ టీచర్లు, ఆటో యూనియన్ నాయకులు శిశుసంక్షేమశాఖ అధికారి చింతా రామజోగి తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లబ్ధిదారుల ఆందోళన

తాళ్లరేవు : గృహ నిర్మాణ పథకంలో రుణాలు మంజూరు అయినప్పటికీ నిధుల విడుదలలో తీవ్ర జాప్యం చేస్తున్నారని గృహ లబ్ధిదారుల ఆందోళన వ్యక్తంచేశారు.

తాళ్లరేవు మండలంలో వివిధ గ్రామాలలో ప్రభుత్వం మంజూరుచేసిన గృహ రుణాలు ఏళ్ళు గడిచినా నిధుల విడుదలలో తీవ్రజాప్యం చేస్తున్నారని మొదటి విడతలో రూ. 1.50 లక్షలకు గాను రూ. 14 వేలు ఇచ్చి సంవత్సరం గడిచినా ఇప్పటికీ నిధులు విడుదలచేయలేదని ఎప్పుడు విడుదల చేస్తారని గృహ నిర్మాణ ఎఈ ని అడిగితే నిధులు వచ్చేవరకు ఆగాలని తాము చేసేది ఏమీ లేదంటూ లబ్ధిదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లబ్ధిదారుల ఆరోపించారు.

అలాగే ఈ పథకంలో అధికారి పలు అవకతవకలకు పాల్పడుతున్నారని నేరుగా ముడుపులు చెల్లిస్తేగానే నిధులు మంజూరుచేసే పరిస్థితి కనబడటంలేదన్నారు. ఆఫీసు చుట్టూ తిప్పుకుంటు మనోవేధనకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదుచేయనున్నట్లు లబ్ధిదారులు చెప్పారు.



*భీమిలి నేరళవలస కాలనీలో అక్రమంగా మందుగుండు తయారు సామగ్రి చేస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో క్రైమ్ ఎస్ ఐ పి శీనివాస్ దాడి చేసారు 20 కేజీలు గంధకం, బొగ్గు, సూరాకం, 200 చుచిబుడులు స్వాధీనంచేసుకొని నిందితుడు టిడిపి నాయుకుడు కె. అప్పనను అదుపులోకి తీసుకున్నారు కేసును దర్యాప్తు చేస్తున్నారు*

## 5,6,7 వార్డులలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుచున్న ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా భీమిలి జోన్ తగరపువలసలో గల 5 6 7 వార్డులలో ఇంటింటికి టిడిపి నాయకులు బృందం పర్యటించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలవారి ఇళ్లను సందర్శించారు. ప్రభుత్వపథకా అందరికీ అందేవిధంగా చర్యలు తీసుకుంటామని అందరికీ హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్‌ఛార్జ్ సిహెచ్ విజయబాబు, తగరపువలస టిడిపి టౌన్ అధ్యక్షులు కొప్పలరమేష్, రవ్వ వెంకటరావు, పిట్టా వెంకటరావు, గోపి, దొరబాబు, మంగాదేవి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎ.పి.యన్.జి.ఓ సభను జయప్రదం చేయండి
### - జిల్లా అద్యక్షులు ఆశ్వీర్వాధం

అమలాపురం : ఎ.పి.యన్.జి.ఓ అసోసియేషన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని జిల్లా శాఖ అధ్యక్షులు బూరిగ ఆశ్వీర్వాధం పిలుపునిచ్చారు. ఎ.పి.యన్.జి.ఓ అసోసియేషన్ అమలాపురం తాలుకా యునిట్ కార్యవర్గ సమావేశం యూనిట్ అద్యక్షులు కేశ వదాసు రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ 20వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 3,4 తేదిలలో తిరుపతిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అమలాపురం పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని జైయప్రధం చేయాలని రాంబాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పరమట విజయకుమార్ మాట్లాడుతూ ఎపిఎస్‌జిఓ అసోసియేషన రాష్ట్ర మహాసభకు ముఖ్యమంత్రి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.యన్.జి.ఓ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి ఎం.డి చియాఉద్ధిన్ తిరిగుళ్ళ వెంకటయ్య, రాష్ట్ర నాయకులు ఎ సోమేశ్వర్రావు, సత్యనారాయణ,శ్రీనివాసరావు, కె.బాస్కరరావు, లీలాకుమారి, యిళ్ళ బక్తవశ్చలం, తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బిఎస్ రాధమ్మ



అమలాపురం : పట్టణానికి చెందిన బి.ఎస్. రాధమ్మకు జిల్లా మహిళా ఆర్గనై జింగ్ సెక్రటరీగా నియమిస్తూ తెలుగు దేశం పార్టి కార్యాల యం ప్రకటించింది. రాధమ్మ గత 9 సంవత్స రాలుగా పలు సేవాకార్యక్రమాలు చేస్తూ అందరి హృదాయలలో మంచిమనిషిగా ముద్రవేసు కున్నారు. ఈమె గత సంవత్సరం రాజమండ్రిలో ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రి నిమ్మకామల చినరాజప్ప, అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు సమక్షంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులతో తెలుగుదేశం పార్టి కండువ కప్పించుకున్నారు. అనాటి నుండి రాధమ్మ పార్టి కార్యక్రమాలతో పాటు, సమాజిక సేవలో విరివిగా పాల్గోనటంతో ఆమెకు సమాజికవేత్తగా గుర్తింపు వచ్చింది. రాధమ్మ సేవలను గుర్తించిన తెలుగుదేశంపార్టి ఆమెకు జిల్లా మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించింది.రాధమ్మ న్యాయశాస్త్రంలో డిగ్రి చేసి పిహెచ్‌డి చేస్తున్నారు.

హర్షం: రాధమ్మను తెలుగుదేశంపార్టి జిల్లా మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపిక పట్ల ఉప ముఖ్యమంత్రి, హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి డిప్యూటి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా టిడిపి పార్టి అధ్యక్షులు నామన రాంబాబులకు రాధమ్మ అభిమానులు డా..బడేటి నాగేశ్వర్రావు, డా..పిశ్రీనివాస్‌బాబు, డా..కల్యాణి, న్యాయ వాదులు జి.శాంతికమల, సంసాని అనీల్, పట్నాల వెంకటరమణ, రాయుడు బాబ్జి, ఆర్. ఈశ్వర్రావు, ప్రణీతం శ్రీనివాస్,రెడ్డి శ్రీనివాస రావు, కె.ప్రణీత్‌గౌడ్, గెద్దాడ శ్రీనివాస్, డి.రామ కృష్ణ, ఉందుర్తినారాయణ, రాంజీ రెడ్డిబాబు, ఎస్.కె.లాల్, ప్రదీప్‌గౌడ్, ఎస్.కె, షఖీల్, హీరా, సుజాత, జాన్సి, సుమ, హర్షంవ్యక్తం చేసారు.

## స్వామి వారి ఆలయంలో తిరుప్పావడ సేవ



రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుచున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు గరుడ వాహనంపై మలయప్ప స్వామి వారు పురవీధుల్లో ఊరేగారు. ఉదయం సంకల్పం, విశ్వక్సే న పూజ, పుణ్యాహవచనం, పంచామృత మండపారాధన, మహస్నపన, ప్రధాన హెూమములు, నీరాజన మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదగోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీస్వామి వార్కి తిరుప్పావడ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాలన్ని వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు అర్చక బృందం రంగరంగ వైభవంగా గరుడ వాహన సేవ నిర్వహించారు. స్వామికి అత్యంత ముఖ్యమైన సేవ గరుడసేవ కావడంతో భక్తుల తాకిడి పెరిగి ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఆలయచైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించారు. కోలాటాలు, కేరళ వాయిద్యాలు, బ్యాండు మేళాలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాణా సంచా అమ్మకాలకు లైసెన్సు తప్పనిసరి సిఐ

పెద్దాపురం : దీపావళి సందర్భంగా బాణాసంచా సామగ్రిని లైసెన్సు లేకుండా అమ్మితే కేసులు నమోదుచేస్తామని సిఐ వీరయ్య గౌడ్ హెచ్చరించారు. అమ్మకందారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. బాణాసంచా తయారీ కేంద్రాలను రెవెన్యూ, ఫైర్ అధికారులతో పరిశీలించారు. బాణాసంచా అమ్మకందారులు, వారికి కేటాయించిన స్థలాలో మాత్రమే బాణాసంచా వస్తువులు అమ్మాలని తెలిపారు.

## ఆస్తి పన్ను సమయానికి చెల్లించాలి ...
### జోన్ -4 ఇంచార్జ్ కమిషనర్ సత్యనారయణ

కంచరపాలెం : సమయానికి విధిగా ఆస్తి పన్ను చెల్లించాలని జివిఎంసి జోన్ -4 ఇంచార్జ్ కమిషనర్ సత్యనారయణ పేర్కొన్నారు. ఈమేరకు గ్రేటర్ విశాఖ 38 వ వార్డు పరిదిలో వివిద ప్రాంతల్లో పర్యటించిన ఆయన వార్డుపరిధిలో జివిఎంసికి చెలించాల్సిన ఆస్తిపన్ను సమయానికి చెల్లించాలని గృహ యజమానులకు సూచించారు . వార్డులో జివిఎంసి షాప్‌ల్లో వ్యాపారాలు సాగిస్తున్న వ్యాపారస్తులు సక్రమంగా అద్దె చెల్లించలేని కారణంగా సదరు షాప్ లను సీజ్ చేశారు . కార్యక్రమంలో జోన్ -4 అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్, వార్డు బిల్ కలెక్టర్ అజైయ్ కుమార్ ,సురేష్ తదితరులు పాల్గోన్నారు

## ప్రతిభా అవార్డులకు ఆరుగురు విద్యార్థినులు ఎంపిక

ఆలమూరు : ఆలమూరు మండలంలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఆరుగురు విద్యార్థినులు ప్రతిభా అవార్డులకు ఎంపికయినట్లు ఎంఈఓ ఎన్.రామచంద్రరావు తెలిపారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మండల కేంద్రం, ఆలమూరులోని సిద్ధార్థ హైస్కూల్ ఇంగ్లీషుమీడియం బి.సి. కేటగిరికి చెందిన విద్యార్థిని వి.రామనాగ అంజని, అదే స్కూల్‌లో ఒ.సి. కేటగిరికి చెందిన కోటిపల్లి సరితారాణి, చెముడులంకలోని శ్రీ షిరిడిసాయి విద్యానికేతన్ ఇంగ్లీషుమీడియం ఒ.సి. కేటిగిరికి చెందిన విద్యార్థినిలు దూలం వెంకట శిరీష, నాగిరెడ్డి గాయత్రి సత్యాదేవి, అదే స్కూల్‌లో ఎస్.సి.కేటగిరికి చెందిన విద్యార్థిని ఎన్.ఝాన్సీలత, ఆలమూరు బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల ఎస్.టి. కేటగిరికి చెందిన గాడా మల్లిక ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారని ఆయన వివరించారు.

## సి సి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి

పెదపూడి : రాష్ట్రంలో ప్రతీ గ్రామం అభివృద్ధి చెందాడమే లక్ష్యమని ఉపముఖ్యమంత్రి కే ఈ కృష్ణమూర్తి తెలిపారు అనపర్తి పరిధిలోని శేషగిరిరావు పేట సాయిబాబా గుడి వీధిలో సి సి రోడ్ల నిర్మాణనికి రూ 30 లక్షల నిధులు మంజూరయ్యాయి ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేయగా,,,మరో ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డితో కలిసి శిలాపలకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దొరబాబు ఎంపీపీ ఉమామహేశ్వరరావు పశ్చిమగోదావరి ఎమ్మెల్సీ సత్యనారాయణ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు

## వ్యక్తిపై దాడి చేసి నగదు, సెల్‌ఫోన్‌తో పరార్

రావులపాలెం : ఒక వ్యక్తి వద్ద దాడి చేసి నగదు, మొబైల్ ఫోన్ దోచుకుపోయిన సంఘటన మండల పరిధి ఈతకోటలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా, వడలి గ్రామానికి చెందిన కంకిపాటి గోవిందు ఈనెల 11 న ఆటోలో వడలినుండి రాజమండ్రి వెళుతూ ఈతకోట భారత్ పెట్రోలు బంకు వద్దకు వచ్చే సరికి రాత్రి కావడంతో ఆటోను బంకు వద్ద పార్కుచేసి నిద్రిస్తుండగా గురువారం ఉదయం 3 గంటల సమయంలో ఒక వ్యక్తి వచ్చి తనను లేపి ఇక్కడున్నావేంటి అని అడిగి తన చేతిలో ఉన్న కర్రతో బలంగా కొట్టి తన జేబులో ఉన్న 17వేలు నగదు, సెల్‌ఫోన్ తీసుకొని ఐషర్ వేన్‌లో రావులపాలెం వైపు వెళ్లినట్లు ఫిర్యాదులో గోవిందు పేర్కొన్నాడని ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దాతల సహకారం మరువలేనిది

రావులపాలెం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు నల్లమిల్లి సూర్యానారాయణరెడ్డి, డా॥ గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరి) గార్ల సహకారంతో నిర్మించిన సైకిలు షెడ్డు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ సిస్టమ్, ఫ్రిజ్‌లు గురువారం ప్రారంభోత్సవాలు చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. బాపిరాజు అధ్యక్షత వహించగా జరిగిన సమావేశంలో విక్టరి వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్ నిర్మించుకు నేందుకు ప్రణాళికా బద్ధంగా శ్రద్ధతో విద్యనభ్యసించాలని సూచించారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమ కళాశాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం
### ఎంపిడిఒ కె. హరిప్రసాద్




భీమునిపట్నం : మండలంలో ఉన్న అన్ని పంచాయతీలను బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా రూపొందించడానికి మండల పరిషత్ అధికారులు కార్యాచరణ రూపొందిం చారు. 26 పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అమలు జరుపుతామని ఇందుకోసం గ్రామ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాలలో స్వచ్ఛ భారత్ కార్య క్రమాన్ని అమలు జరపడానికి మూడునెలలు కాలపరిమితిగా నిర్ణయించామని ఇందుకోసం మండలపరిషత్ లోగోని తయా రుచేసి అన్ని గ్రామపంచా యతీ లలో ఏర్పాట్లు చేస్తున్నామని, భీమిలి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని ఎంపిడిఒ కె. హరిప్రసాద్ అన్నా రు. గ్రామీణాభివృద్ధి అధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ కార్యద ర్శులను చైతన్యం చేస్తున్నామని బహిరంగ మల, మూత్రలు విసర్జించవద్దని ప్రచారం చేస్తున్నామని అన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల వివరాలు సేకరణ ప్రారంభం



పరవాడ : అగ్రిగోల్డ్‌లో పెట్టబడులు పెట్టి మోసపోయిన బాధితుల వివరాల నమోదు కార్యక్రమంను పోలీస్‌శాఖ వారు గురువారం ప్రారంబించినారు. ఈ కార్యక్రమం లో పరవాడ ఇన్ చార్జి సి. ఐ. సాయి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్టేషన్ కు ఎదురుగా బసవతారక రామ కోలనీలో సామజిక భవనం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని చెప్పారు. పదమూడు రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. బాధితులంతా పెట్టు బడులు పెట్టిన బాండ్లు, రసీదులు, వారి ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్‌పుస్తకాలు తీసుకు రావాలని కోరారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తామని సి.ఐ.తెలిపారు.

ఈ కార్యక్రమంలో అయనతో పాటుపరవాడ ఎస్.ఐ. వెంకటరావు మరియు స్టేషన్ సిబ్బంది తథితర్లు పోల్గొన్నారు.

## పినపళ్లలో ఎ.ఎమ్.సి. ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



ఆలమూరు : మండల పరిధి పినపళ్ల పశు వైద్య శాలలో గురువారం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ పశువైద్య శిబిరాన్ని ఎ.ఎమ్.సి. చైర్మన్ ఈదల నల్లబాబు సత్యనారాయణ చౌదరి (నల్లబాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పినపళ్ల సర్పంచ్ కొత్తూరి వీరన్ననాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కన్నా టిడిపి ప్రభుత్వం ఒక్కొక్క పశువైద్య శిబిరానికి రూ.20వేలు ఖరీదుచేసే మందులు రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుతోందని ఆయన అన్నారు అనంతరం 168 పశువులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి. వైస్ ఛైర్మన్ గుడిమెట్ల బాల గంగాధర రామ్మోహనరావు, మెంబర్ షేక్ మీరాసాహెబ్, ఎ.ఎమ్.సి. కార్యదర్శి టి.ప్రసన్నబాబు, మండపేట ఎ.డి. డా॥ ఉమామహేశ్వరరావు, ఆలమూరు ఎ.డి. డా॥ ఓ.రామకృష్ణ, గుమ్మిలేరు పశువైద్యాధికారిణి డా॥ సి.హెచ్.మౌనిక, జెడ్.పి.టి.సి.దండంగి మమత రామారావు, మండల వైస్ ఎం.పి.పి. గుత్తుల శ్రీనివాస్, మాజీ జెడ్.పి.టి.సి రామానుజుల శేషగిరిరావు, ఆలమూరు సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, మండల టిడిపి అధ్యక్షులు సిద్దిరెడ్డి పెద్దకాపు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్కినేని పేరుతో బాధ్యత పెరిగింది : సమంత



టాలీవుడ్ నటి సమంత ఇప్పుడు అక్కినేని సమంతగా మారిన విషయం తెలిసిందే. నాగార్జున ముఖ్య పాత్రలో సమంత నటించిన రాజుగారి గది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నాగార్జున అండ్ చిత్రయూనిట్ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అక్కినేని సమంతగా మీరు ఎలా ఫీలవుతున్నారని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ..అక్కినేని పేరుతో తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పింది సమంత. అక్కినేని అభిమానుల అంచనాలకు అనుగుణంగా నడుచుకుంటానని చెప్పింది సమంత. తన భర్త, కుటుంబం ఎలాంటి ఆంక్షలు విధించకుండా సినిమాలు చేసేందుకు తనకు ఎంతో స్వేచ్ఛనిచ్చారని తెలిపింది సమంత. ఓంకార్ డైరెక్షన్ లో తెరకెక్కిన రాజుగారి గది 2 సినిమాలో సమంత లాయర్ గా కనిపించనుంది.


# ఫిబ్రవరిలో ముహూర్తం!



మహేష్‌బాబు 25వ చిత్రం త్వరలో పట్టాలెక్కనుంది. ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో రాజకీయ నేపథ్యంలో తెరకెక్కుతున్న భరత్ అనే నేను చిత్రంలో నటిసున్నారు మహేష్. ఈ చిత్రం తరువాత ఆయన వంశీపైడిపల్లితో ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. దిల్‌రాజు, సి.అశ్వనీదత్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రం ఫిబ్రవరి నుంచి సెట్స్‌పైకి రానున్నట్లు సమాచారం. తొలుత సంక్రాంతికి చిత్రీకరణ మొదలు పెట్టాలని చిత్ర వర్గాలు భావించాయి. అయితే భరత్ అనే నేను చిత్రీకరణ కారణంగా ఫిబ్రవరి నుంచి ప్రారంభించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అమెరికాలో అత్యధిక భాగం చిత్రీకరణ జరుపుకోనున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహకుడిగా పి.ఎస్.వినోద్, సంగీత దర్శకుడిగా దేవీశ్రీప్రసాద్ పనిచేయనున్నారు.

# చిత్రభాను


## తేజ డైరెక్షన్‌లో వెంకీ !



నేనే రాజు నేనే మంత్రి తర్వాత మళ్లీ తేజ డైరెక్ట్ చేయనున్న సినిమాలో విక్టరీ వెంకటేష్ నటించనున్న సంగతి తెలిసిందే. ఫిలింనగర్ లేటెస్ట్ అప్‌డేట్స్ ప్రకారం ఈ సినిమాలో వెంకీ ఓ ప్రొఫెసర్ పాత్రలో నటించనున్నాడు. రెండు విభిన్నమైన షేడ్స్ కలిగిన ఈ పాత్రకు ప్రస్తుతం తేజ మరింత పదును పెడుతున్నాడు. తేజ చెప్పిన కథ నచ్చడంతో వెంకీ వెంటనే ఈ సినిమాకు సైన్ చేశాడట. నవంబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమాను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి సంయుక్తంగా నిర్మించనున్నాయి. వెంకీ హీరోగా తెరకెక్కనున్న ఈ సినిమాలో కథ ప్రకారం మరో యంగ్ హీరోకి కూడా అవకాశం వుంది. కానీ ఆ యంగ్ హీరో ఎవరు, వెంకీ సరసన జత కట్టబోయే హీరోయిన్ ఎవరు అనే విషయాల్లో ప్రస్తుతానికి తేజ ఇంకా ఓ నిర్ణయానికి రాలేదు. ఇప్పటికే ఈ సినిమా కోసం కంపోజర్ అనూప్ రూబెన్స్ రెండు పాటలు కూడా రెడీ చేసి పెట్టాడు.

నేనే రాజు నేనే మంత్రి తర్వాత తేజ మరోసారి అనూప్‌తో కలిసి పనిచేస్తుండగా గోపాల గోపాల తర్వాత వెంకీతో అనూప్ కలిసి పనిచేస్తోన్న సినిమా కూడా ఇదే.

## రామ్ చరణ్‌కు మెగాస్టార్ అల్టిమేటం!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం సైరా నరసింహా రెడ్డి. స్వాతంత్ర్యం రాక ముందు నాటి ఇతివృత్తంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఉయ్యాలవాడ నరసిం హా రెడ్డిగా చిరంజీవిగా ఈ మూవీలో కనిపించనున్నారు. రామ్ చరణ్ ఈ సినిమాను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్మిస్తు న్నారు. 1940ల నాటి సినిమా కావడంతో ఇందులో భారీగా విజువల్ ఎఫెక్ట్స్ ఉపయోగించనున్నారు. సైరాతో భారీ విజయం అందుకోవాలని చిరంజీవి భావిస్తుండగా.. రామ్ చరణ్ ఖర్చుకు ఏ మాత్రం వెనుకాడటం లేదు. బ్రిటిష్ పాలనను కళ్లకు కట్టేలా.. భారీ రేంజ్‌లో ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉపయోగించనున్నారని తెలుస్తోంది. గ్రాఫిక్స్ క్వాలిటీ విషయంలో ఏ మాత్రం రాజీపడొద్దని మెగాస్టార్ తన కుమారుడికి అల్టిమేటం జారీ చేశారట. దీంతో చరణ్ లండన్లోని ప్రముఖ విజువల్ ఎఫెక్ట్స్ సంస్థలను సంప్రదించారని తెలుస్తోంది. ఈ సినిమాను తెలుగుతోపాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌కు భారీ స్పందన లభించిన సంగతి తెలిసిందే.

# వృద్ధనటుడిని ప్రేమిస్తున్న నమిత..?



తన భారీ అందాలతో కోలీవుడ్ తంబిలను అలరించిన నమిత గుర్తుండే ఉంటుంది. ఇటీవలి కాలంలో సినిమాల్లో అవకాశాలు రాక రాజకీయాల్లో చేరతాను అంటూ కొంత కాలం పాటు హడావిడి చేసింది. నమిత చేరతానన్నా ఏ రాజకీయ పార్టీ అంత సాహసం చేయలేకపోయింది. ఇక సినిమాలు, రాజకీయాలు అచ్చిరావనుకున్నదేమో ప్రేమ వ్యవహారానికి తెర తీసింది. పలు భాషలలో నటించిన నటుడు శరత్‌బాబుతో నమిత ప్రేమ వ్యవహారం నడుపుతోందన్న వార్త కోలీవుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తోంది. దీనికి తోడు ఇటీవల శరత్‌బాబు కూడా తన రెండు పెళ్ళిళ్ళూ పెటాకులైనాయనీ, ముచ్చటగా మూడోసారి ఓ హీరోయిన్‌తో అఫైర్ సాగిస్తున్నాననీ బహిరంగంగానే చెప్పాడు. దాంతో ఆ మూడో భార్య నమితేనని అందరూ ఫిక్స్ అవుతున్నారట!

### నవంబరు 15, 16, 17 తేదీలలో

# విశాఖలో అగ్రి హాకథాన్ సదస్సు



విశాఖపట్నం : నవంబర్ 15, 16, 17వ తేదీలలో విశాఖలో అగ్రి హాకథాన్ సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం తన చాంబర్లో వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి డి. రాజశేఖర్, బిల్‌గేట్స్ ఫౌండేషన్ అధికార్లతో సమావేశమయ్యారు. 15వ తేదీ సాయంత్రం సదస్సు ప్రారంభమవుతుందని, ముఖ్యమంత్రి హాజరుకానున్నారని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి, వివిధ రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులు హాజరు కానున్నారని రాజశేఖర్ తెలిపారు. 16వ తేదీ ముగింఉ రోజున బిల్‌గేట్స్, ముఖ్యమంత్రి హాజరుకానున్నారు.

ఈ సమావేశానికి 1000 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ సదస్సులో15వ తేదీన వ్యవసాయ శాఖకు సంబంధించిన ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారు. విశాఖలో గతంలో జరిగిన పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ స్థాయిలో హేంగర్స్ నిర్మించి సదస్సు నిర్వహించనున్నారు. వచ్చిన అతిథులకు నగరంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించే ఏర్పాట్లు చేస్తున్నారు. బిల్‌గేట్స్ నగరంలో రెండు గంటలపాటు ఉంటారు. మూడు రోజులపాటు జరిగే సదస్సులో మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమం, తదుపరి రోజులలో వివిధ అంశాలపై సదస్సు నిర్వహిస్తారు.

# మీడియా సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

**-మీడియా సంబంధాలపై అవగాహన సదస్సులో ఎస్పీడీ జి. శ్రీనివాస్**



విజయవాడ : మీడియాలో చేసిన పనులు చెప్పుకోవాలని వారి సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. శ్రీనివాస్ అన్నారు. విజయవాడలోని ఐలాపురం హోటల్లో గురువారం పదమూడు జిల్లాల విద్యాశాఖాధికారులు, సర్వశిక్షా అభియాన్ జిల్లాల ప్రాజెక్ట్ అధికారులు, జిల్లాల సామాజిక చైతన్య అధికారులు(సీఎంవోలు), జిల్లా బాలికాభివృద్ధి అధికారులతో మీడియా సంబంధాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీడీ జిల్లా స్థాయి అధికారులంతా మీడియాకు అందుబాటులో ఉండాలని వారికి అభివృద్ధి సమాచారం ఇవ్వడానికి ఎప్పుడూ వెనకాడవద్దని చెప్పారు.

రెండు విడతలుగా కొనసాగిన సదస్సులో ఉదయం ఏఎస్పీడీ మధుసూదన రావు, ఐ అండ్ పీఆర్ విశ్రాంత జేడీ, సెర్ప్ పీఆర్వో జాన్సన్ చోరగుడి మాట్లాడారు. గత పాతికేళ్లలో ప్రభుత్వ శాఖలు, ఉద్యోగులతో పాటుగా మీడియా రూపం కూడా ఎంతో మారిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మీడియా అభివృద్ధికి అవరోధమా లేక సానుకూలమా అనేది పరిశీలిస్తే ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న వాటిని పట్టించుకోకుండా లోపాలను మాత్రమే ఎత్తి చూపడం జరుగుతోందనే అభిప్రాయం ఉందని అన్నారు. అయితే పాజిటివ్ వార్తలు అందజేయడంలో ప్రభుత్వోద్యోగులు ముందడుగు వేయాలని సూచించారు.

అలాగే రచన జర్నలిజం కళాశాల ప్రిన్సిపాల్ రేవూరు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏదైనా సమాచారాన్నిఅందించాలనుకుంటే పత్రికల డెడ్ లైన్ తెలుసుకుని, దాని ప్రకారమే ముందుగా ఇచ్చే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వార్త అందించాక ఫాలో అప్ చేసుకోవడం ద్వారా మంచి సంబంధాలు కొనసాగించవచ్చన్నారు. ఖండనల విషయంలో తప్పనిసరిగా ప్రొటోకాల్ పాటించాలని, ప్రభుత్వ ఉద్యోగులైన డీపీఆర్వోలతో సమన్వయం చేసుకుని వారి ద్వారా సమాచారం మీడియాకు అందజేయాలని సూచించారు.

సీనియర్ జర్నలిస్ట్, ఏపీ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చెవుల కృష్ణాంజనేయులు మాట్లాడుతూ విద్యాశాఖకు సంబంధించి ఉన్నతాధికారుల సూచనలతో జిల్లా స్థాయిలో పీఆర్వోలను నియమించుకోవాలన్నారు. సర్వశిక్షా అభియాన్ ఎస్పీడీ జి. శ్రీనివాస్ నేతృత్వంలో ఇది సాధ్యమవుతుందని భావిస్తున్నానన్నారు.

రెండో సెషన్లో ఎన్టీవీ సీనియర్ రిపోర్టర్ రెహానా మాట్లాడుతూ పత్రికా రంగానికి, టీవీ రంగానికి మధ్య భారీ వ్యత్యాసం ఉందన్నారు. ప్రభుత్వాధికారులు చేసే కార్యక్రమాలు టీవీలో రావాలంటే ఆ స్థాయి వార్త అయి ఉండాలని, తప్పనిసరిగా విజువల్ ఉండాలని, అప్పుడే ఆ వార్తకు టీవీలో స్థానం లభిస్తుందని చెప్పారు. జర్నలిస్టులతో సత్సంబంధాలు కొనసాగించినంత మాత్రాన అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడినా ఉపేక్షిస్తారని భావించడం సరికాదని అన్నారు.

సీనియర్ పాత్రికేయులు, టైమ్స్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ ఎడిటర్ దారా గోపి మాట్లాడుతూ ఏదైనా సంఘటన ఎక్కువ స్థాయిలో ప్రభావం చూపగలిగేదైతేనే జాతీయ మీడియాలో స్థానం పొందుతుందని చెప్పారు. అధికారులు ఇచ్చే సమాచారం వారిది కాదని, కేవలం వారు సమాచారాన్ని పంచుకోవడం అవుతుందని అన్నారు. కొన్ని జాతీయ పత్రికలు విద్యార్థుల కోసమే కొన్ని పేజీలను కేటాయించాయని, అధికారులు వాటిని ఉపయోగించుకునేలా సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్ రావు, కేజీబీవీ జెఎస్ నాగేశ్వరరావు, స్టేట్ కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ కృష్ణమోహన్, సర్వశిక్షా అభియాన్ మీడియా సలహాదారు, సీనియర్ జర్నలిస్ట్ వేంపల్లె షరీఫ్, స్టేట్ సీఎంవో కన్సల్టెంట్ డా. ఎస్వీ లక్ష్మణ రావు మొదలైన వారు పాల్గొన్నారు.

# ఆహారభద్రత చట్టం వచ్చాక ఆహారం రాజ్యాంగపు హక్కుగా మారింది



విశాఖపట్నం: జాతీయ ఆహార భద్రతా చట్టం వచ్చాక ఆహారం అనేది రాజ్యాంగపు హక్కుగా మారిపోయిందని రాష్ట్ర ఆహార కమిషన్ జె.ఆర్.పుష్పరాజ్ తెలిపారు. గురువారం ఛైర్మన్ గవర్నర్ బంగ్లానందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. జాతీయ ఆహార భద్రతా చట్టం వచ్చాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా రాష్ట్ర ఆహార కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పసిబిడ్డ స్థాయి నుండి గర్భిణీ, బాలింత వరకూ ఐసీడీఎస్ ద్వారా, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న ఆహార పదార్థాలను సక్రమంగా, నాణ్యతగా అందేలా పర్యవేక్షించడమే ఆహార కమిషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కమిషన్ క్యాసీ జ్యూడిషియరీ సంస్థయని కమిషన్‌కు విస్త్రత అధికారులున్నాయని, సంయుక్త కలెక్టర్ల తీర్పులపై అప్పీళ్లను పర్యవేక్షించడమే కాక సుమోటోగా కేసులను స్వీకరిస్తుందని అన్నారు. కమిషన్ దృష్టికి కొన్ని ఫిర్యాదులందాయని, ముఖ్యంగా రేషన్ దుకాణాలు సమయ పాలన పాటించడం లేదని, అలాంటి డీలర్ల లైసెన్సులను రద్దు చేస్తామని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో కమిషన్ తరపున పనిచేయడానికి బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ బృందాలల జేసీ-2, డిఇఓ,డిఎస్ఒ, లీగల్ మెట్రాలజీ అధికారులు, ఐసీడీఎస్, జీసీసీ అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆరుగురు సభ్యులు గల రాష్ట్ర కమిషన్‌లోని సభ్యులు జిల్లాలో పర్యటించి పర్యవేక్షిస్తారని అన్నారు. కల్తీ నిరోధానికి వైద్య ఆరోగ్య శాఖతో కన్వర్జన్స్‌తో పనిచేస్తూ కమిషన్ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో కమిషన్ సభ్యులు ఎల్.బి.వెంకటరావు, రూరల్ డిఎస్ఓ సువార్తా రాణి తదితరులు హాజరైనారు.

# ధర్మానికి ఎప్పుడూ మంచికాలమే

- ప్రభుత్వ కబంధ హస్తాల్లో దేవాదాయ శాఖ
- దేవుని భూములా? వ్యాపార కేంద్రాలా?
- హిందూ జాతిపై దుర్మార్గుల దాడి నశించాలి
- కాలసర్పదోషం, చతుగ్రహ కూటమి అంటే దుర్మార్గత్వమే
- రాబోయే కాలాన్ని ప్రజలే నిర్ణయిస్తారు
- శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి




విశాఖపట్నం: భారత దేశం సర్వ ధర్మాలకూ నిలయమని, సృష్టి ఆవిర్భావం నుంచి ధర్మానిదే పైచేయిగా నిలుస్తూ వచ్చిందని అటువంటి ధర్మానికి ఎపుడూ మంచి కాలమే వస్తుందని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పేర్కొన్నారు. దేశానికి వెన్నెముకలైన రైతులు, సైనికులు క్షేమంగా ఉండాలని శారదాపీఠ ప్రాంగణంలో ఈ నెల 16వ తేదీ వరకు అతిరుద్ర, లక్షచండీయాగాన్ని ఉత్తర పీఠాధిపతి బాలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ యాగాన్ని గత 11 సంవత్సరాలుగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి సౌజన్యంతో విశ్వశాంతికి మరియు లోక కల్యాణార్థమై వీటిని నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం ముందుగానే గోపూజతో ప్రారంభమై గణపతి పూజ, దీక్షాధారణ, రుత్విగ్వరణ, అగ్నిమథనంతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశం నలుమూలల నుంచి నిష్ణాతులైన 300 మందికి పైగా వేదపండితులు పీఠప్రాంగణానికి విచ్చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామి అనుగ్రహభాషణం చేస్తూ ఈ నెల నుండి 2018 జనవరి వరకు దేశానికి కాలసర్ప దోషం, చతుగ్రహ కూటమి ఉండడం అంటే ఏమిటో అని అనుకున్నాం కానీ, ఆ కాలమంతా దుర్మార్గులకు అండగా ఉండే కాలమని అనుకోలేదని అన్నారు. ఈ కాలంలో దుర్మార్గత్వానిదే పైచేయిగా ఉంటుంది. రాక్షసత్వం పెచ్చురిల్లుతుందన్నారు. వీరి దుర్మార్గత్వపు ఆలోచనలతో బ్రాహ్మణులపైనా, కులాల పైనా, హిందూ మతంపైనా దాడులు నిర్వహించి విధ్వంసాలు సృష్టిస్తుంటారు. బ్రాహ్మణులకు అండగా శారదాపీఠం ఎప్పుడూ నిలుస్తుంటుంది. ఇదిమాత్రం సత్యం. ఇలాంటి మహాయజ్ఞాలు దేశ సౌభాగ్యానికి నిర్వహించడం జరుగుతూంటుందని మహాస్వామి పేర్కొన్నారు. ఎవరైతే బ్రాహ్మణుల మీద దాడి చేస్తున్నారో వారు వినాసకాలం తెచ్చుకోబోతున్నారు. ప్రభుత్వ కబంధ హస్తాల్లో ఉన్న టిటిడి, దేవాదాయ ధర్మాదాయ శాఖలు నిర్వహించాలి. కాని ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ ధూప దీప నైవేద్యాల కోసం ఇచ్చిన భూములు లీజుకు ఇస్తూ ప్రభుత్వాలు వ్యాపారం చేసుకుంటున్నాయని విమర్శించారు. ఆ భూములను వ్యాపార కేంద్రాలుగా మార్చేస్తున్నారు. ఈవిషయమై ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించినా నేతలకు కనువిప్పు కలగడం లేదన్నారు. ఇలాంటి విషయాలు ప్రజలకు తెలియాలి. ప్రభుత్వాలు ఎంత మోసం చేస్తున్నాయో కనువిప్పు కలగాలి.



ఒక టిటిడి, ఒక దేవాదాయ శాఖ అధికారులను చేతకానివారిని చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నాయి. నిష్కల్మషంగా ఉన్న వారిని, సేవా భావంతో ఉన్న వారిని పెట్టుకోకుండా రాజకీయ నిరుద్యోగులను నియమించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. దేవాలయ భూములను వీరి సొత్తుగా 33, 99 సంవత్సరాలు పాటు లీజుకు ఇస్తూ ఆ భూములను అనుభవిస్తున్నారనడంలో సందేహం లేదు.

ఈ ఉద్యోగులంతా ఈ ప్రభుత్వంలో కేవలం 5 సంవత్సరాలు ఉద్యోగం చేసుకునే వారు మాత్రమే. ఇది ఎంత దుర్గార్మమో కదా. ఈ విషయాలపై మేము ప్రస్తుతం ఏమీ ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు. సమయం కోసం ఎదురు చూస్తున్నాం. అంతేకాని ఏమీ మాట్లాడడం లేదంటే అదేదో చేతకాని తనమని అనుకుంటే పొరపాటే. రాజకీయ నాయకులకు మంచి సలహాలు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని అన్నారు. రాబోయే కాలాన్ని ప్రజలే నిర్ణయిస్తారని స్వామీజీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ లోకకల్యాణార్థం స్వామి వారు చేస్తున్న ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నారని తెలియజేశారు. అనంతరం పలువురు భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు. శారదాపీఠ ధర్మాధికారి కామేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలులో భారీ చోరీ!

### రూ.కోటి బంగారం, రూ.5లక్షలు నగదు అపహరణ

హైదరాబాద్ : గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలులో భారీ చోరీ జరిగింది. హైదరాబాద్ నగరానికి వస్తున్న ఓ మహిళ బ్యాగులోని భారీ మొత్తంలో నగదు, నగలు చోరీకి గురయ్యాయి. సికింద్రాబాద్‌లో రైలు దిగే సమయంలో గుర్తించిన బాధితురాలు స్థానిక రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాజమహేంద్రవరానికి చెందిన వాణి మియాపూర్‌లో నివాసం ఉంటున్నారు. బంధువుల శుభకార్యం ఉండటంతో రాజమహేంద్రవరానికి వెళ్లిన ఆమె తిరిగి గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి గురువారం ఉదయం సికింద్రాబాద్ చేరుకుంది. రైలు దిగే సమయంలో బ్యాగు చూసుకోగా అందులో ఉండాల్సిన రూ.5లక్షల నగదుతో పాటు రూ.కోటి విలువ గల బంగారు నగలు చోరీకి గురైనట్లుగా గుర్తించారు. దీంతోబాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఏపీకి చెందిన ఓ మంత్రి బంధువని పోలీసులు తెలిపారు.

## దూసుకెళ్లిన మార్కెట్లు

ముంబయి: గణాంకాల వేళ దేశీయ మార్కెట్లు దూసుకెళ్లాయి. జులై-సెప్టెంబర్ త్రై%మాసిక ఫలితాలు, పారిశ్రామికోత్పత్తి, సీపీఐ ద్రవ్యోల్బణం గణాంకాలపై సానుకూలంగా ఉన్న మదుపర్లు కొనుగోళ్ల వైపు మొగ్గుచూపారు. దీంతో ఆరంభ ట్రేడింగ్ నుంచే జోరు సాగించిన సూచీలు.. భారీ లాభాలను సాధించాయి. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా ఎగబాకి.. 32వేల మైలురాయిని దాటగా.. నిఫ్టీ కూడా 10,100కు చేరువైంది. గురువారం ఉదయం 31,894 వద్ద ఉత్సాహంగా ప్రారంభమైన సెన్సెక్స్.. కొనుగోళ్ల మద్దతుతో రాణించింది. ఆద్యంతం లాభాల్లో సాగిన సూచీ.. మార్కెట్ ముగిసే సమయానికి 348 పాయింట్లు లాభపడి 32,182 వద్ద స్థిరపడింది.

## వచ్చే నెల 9న హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలు

న్యూఢిల్లీ : హిమాచల్ ప్రదేశ్ శాసనసభ ఎన్నికలు ఒకే దశలో జరుగుతాయని ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. వచ్చే నెల 9న పోలింగ్ జరుగుతుందని పేర్కొంది. ఓట్ల లెక్కింపు డిసెంబరు 18న జరుగుతుందని తెలిపింది. హిమాచల్ ప్రదేశ్‌లో 49.05 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. 7521 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ జరుగుతుంది. ఈవీఎంలు, వీవీపీఏటీలను ఉపయోగించి పోలింగ్ నిర్వహిస్తారు.

## చెత్త బదిలీ కేంద్రాన్ని కంపోస్ట్‌యార్డుగా తీర్చిదిద్దండి

### - కమిషనర్ హరినారాయణన్



గాజువాక : గాజువాక జోన్-5 చెత్త బదిలీ కేంద్రాన్ని జివియంసి కమిషనర్ హరినారాయణన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఏరోజు చెత్తను ఆరోజే డంపింగ్ యార్డుకు రవాణా చేయాలని పేర్కొన్నారు. చెత్త బదిలీ కేంద్రం ప్రాంగణం లో కంపోస్ట్ తయారీకి నిర్మిస్తున్న షెడ్స్‌ను పరిశిలించి పలు సూచనలు చేశారు. కంపోస్ట్ యార్డు రూపకల్పన, చెత్త బదిలీ చేస్తున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భారీగా కంపోస్ట్ తయారుకు మరిన్ని షెడ్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏ.యం.ఓ.హెచ్ డా.యస్ జయరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## విపత్తు ప్రమాద నియంత్రణలో ఇస్రో సహకారం

ఆంధ్రవిశ్వవిద్యాలయం : విపత్తు ప్రమాద నియంత్రణలో ఇస్రో సహకారం అందిస్తోందని ఇస్రోకు చెందిన ఎన్ఆర్ఎస్‌సి ఉప సంచాలకులు డాక్టర్ వి.భానుమూర్తి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న రిమోట్ సెన్సింగ్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. సదస్సులో రెండో రోజులో భాగంగా ఆయన కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వహణలో అవసరమైన సాంకేతిక సహకారాన్ని పొరుగు దేశాలకు సైతం అందించడం జరుగుతోందన్నారు. ఇస్రో అందించే ఉపగ్రహ ఛాయా చిత్రాలను విశ్లేషించి రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత నోడల్ ఏజన్సీలు, మంత్రిత్వ శాఖలు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. తుఫానులు, వరదలు సంభవించే సమయంలో ముందస్తు సమాచారం అందించి నష్ట నియంత్రణ జరపడం సాధ్యపడుతోందన్నారు. హిమాలయ ప్రాంతాలలో కొండచరియలు విరిగిపడటం, ఉత్తరాఖండ్ వరదల సమయంలో ఇదే విధమైన సాంకేతిక సమాచారాన్ని అందించడం జరిగిందని ఉదహరించారు. విద్యా సంస్థలతో సంయుక్తంగా కలసి పనిచేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రాజెక్టులను అందించడం జరుగుతోంద్నారు.

తమకు జీడిమెట్లలో ప్రత్యేకంగా ఇంక్యుబేషన్ కేంద్రం ఉందన్నారు.

విద్యార్థులు తమ స్వీక ఆలోచనలతో నూతన మోడల్స్‌ను అభివృద్ధి చేయడం, స్టార్టప్‌లను ప్రారంభించడానికి సహకారం అందిస్తామన్నారు. జియో టాగింగ్ ప్రక్రియలో యువత భాగస్వాములు కావాలన్నారు. విశ్వవిద్యాలయాలు జ్ఞాన వాహన నిలయాలుగా ఉండాలన్నారు. విద్యార్థుల్లో ఉపాధి ఆసక్తి పెరుగుతోందని, అదే సమయంలో పరిశోధనల పట్ల ఉత్సుకతను వీరిలో రేకెత్తించాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వవిద్యాలయాలలో దీనికి అనువైన పరిస్తితులను కల్పించి వారిని పరిశోధన రంగం దిశగా నడిపించాలన్నారు.

## ఇక నుంచి ఐపీఎల్ కూడా ఆడను

- రిటైర్మెంట్.. నా సొంత నిర్ణయమే!
- టీమ్‌ఇండియా పేసర్ ఆశిష్ నెహ్రా



హైదరాబాద్: టీమ్‌ఇండియా పేసర్ ఆశిష్ నెహ్రా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికేందుకు నవంబరు 1న ముహూర్తం ఖరారైన సంగతి తెలిసిందే. తాజాగా నెహ్రా దీనిపై మాట్లాడుతూ.. రిటైర్మెంట్ నా సొంత నిర్ణయమే. ఎవరి ఒత్తిడి లేదు. వచ్చే ఏడాది నుంచి ఐపీఎల్ కూడా ఆడను అని తేల్చి చెప్పాడు. ఆసీస్‌తో టీ20 సిరీస్ కోసం బీసీసీఐ ఎంపిక చేసిన జట్టులో నెహ్రా స్థానం దక్కించుకున్నాడు. అయితే ఇప్పటి వరకు జరిగిన రెండు టీ20ల్లోనూ అతడు తుది జట్టులో చేరలేకపోయాడు. చివరి టీ20 కోసం కోహ్లీ సేన హైదరాబాద్ వచ్చింది. ఇరు జట్ల మధ్య శుక్రవారం నిర్ణయాత్మక చివరి టీ20 జరగనుంది. ఈ సందర్భంగా నెహ్రా గురువారం మీడియాతో మాట్లాడాడు. రిటైర్మెంట్ నా సొంత నిర్ణయం. ఎవరి ఒత్తిడి లేదు. నవంబరు 1న న్యూజిలాండ్‌తో జరిగే టీ20 నా చివరి అంతర్జాతీయ మ్యాచ్. స్వస్థలం దిల్లీలో.. సొంత అభిమానుల మధ్య రిటైర్మెంట్ ప్రకటించడం కంటే ఇంకా ఏం కావాలి.


వస్తుసేవల పన్ను

దేశం పన్ను మార్కెట్

పన్ను చెల్లింపుదారులారా గమనించండి!

సెప్టెంబర్ నెల కొరకు జిఎస్‌టిఆర్-3బి ఫైలింగ్ చేసేందుకు గడువు తేదీ 20 అక్టోబరు, 2017.



దయచేసి మీ రాబడులను అతిత్వరగా ఫైలు చేయండి ( వీలయినంత వరకూ దీపావళికి ముందు )

దయచేసి గమనించండి

1. జిఎస్‌టిఆర్-3బి ఫైలింగుతో ఒక నెలకై చెల్లించాల్సిన పన్నును తరువాతి నెల యొక్క 20వ రోజు లోపు చెల్లించవలెను.
2. చివరి నిముషపు రద్దీ నివారించేందుకు మీ రాబడులను సమయంలోగా ఫైలు చేయండి. గడువు తేదీ వరకు నిరీక్షించకండి!
3. 2017, సెప్టెంబరు నెల కొరకు జిఎస్‌టిఆర్-3బి ఫైలింగు చేసేందుకు కాలం పొడిగించబడదు. దయచేసి దీనిని 20 అక్టోబరు, 2017లోగా ఫైలు చేయండి

గమనిక

ఎలక్ట్రానిక్ నగదు/క్రెడిట్ లెడ్జరునుంచి నగదు డెబిట్ అయినపుడు మాత్రమే పన్ను చెల్లింపు పూర్తగును. లెడ్జరు జమ సరిపోదు.

జిఎస్‌టి - ఒక మంచి & సులభతర పన్ను

ఎక్సైజు మరియు కస్టమ్స్ కేంద్ర మండలి & రాష్ట్రములు, కేంద్రపాలిత ప్రాంతముల కమర్షియల్ పన్నుల విభాగములు

www.cbec.gov.in, www.cbec-gst.gov.in

davp 15502/13/0240/1718



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com